జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
గురువారం | 23 | జులై | 2026 ◆ పేజీలు : 9



# గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారితో ఖమ్మం అభివృద్ధి



- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార,చేనేత,జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ఆగస్టు 1 నుంచి ఖమ్మం నగర ట్రాఫిక్‌కు భారీ ఉపశమనం
- దంసలాపురం, కల్లూరు, సత్తుపల్లి వద్ద ప్రజల కోసం ప్రత్యేక ఎగ్జిట్లు ఏర్పాటు
- ఖమ్మం–అశ్వారావుపేట నాలుగు లైన్ల జాతీయ రహదారికి కేంద్రం సూత్రప్రాయ ఆమోదం వెంటనే డీపీఆర్ సిద్ధం చేయాలి
- జాతీయ రహదారుల అనుసంధానంతో ఖమ్మానికి ఔటర్ రింగ్ రోడ్ తరహా వ్యవస్థ
- జాతీయ రహదారి కోసం భూములు ఇచ్చిన రైతులకు మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు
- దంసలాపురం గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి ఆర్‌ఓబీ పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

2 లో...




# ప్రత్యామ్నాయ పంటల సాగువైపు రైతులు మళ్లాలి

- వచ్చే జూన్ వరకు తాగునీటికి సరిపడా నీటి వినియోగంపై కార్యాచరణ సిద్ధం
- రాజీవ్ కాలువ ద్వారా గోదావరి జలాలను తిరిగి ఖమ్మం వైపు మళ్లించే వినూత్న ప్రయోగం కొనసాగుతోంది
- వరి, మిర్చికి బదులుగా ఆయిల్‌పామ్, చిరుధాన్యాలు, పప్పుధాన్యాల సాగుపై రైతులు దృష్టి పెట్టాలి
- రూ.175 లక్షల యూఐడీఎఫ్ నిధులతో సీసీ రోడ్లు, కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన
- వి.వెంకటాయపాలెం డీప్‌కట్ వద్ద గోదావరి జలాలను పరిశీలించిన మంత్రి తుమ్మల,జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** త్రాగునీటిని కాపాడుకుంటూ,రైతులు అధిక నీటి అవసరమున్న పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగువైపు మళ్లాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ కలిసి వి. వెంకటాయ పాలెం డీప్‌కట్ వద్ద గోదావరి జలాల పరిస్థితిని పరిశీలించారు.అనంతరం అధికారులు,ఇంజినీర్లతో ప్రస్తుత నీటి లభ్యత, త్రాగునీటి సంరక్షణ,గోదావరి జలాలను ఖమ్మం వైపు మళ్లించే కార్యాచరణాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రాజెక్టుల్లో నీటి లభ్యత పరిమితంగా ఉన్నందున ప్రతి చుక్క నీటిని

మిగతా 7 లో...

# విద్యార్థులపై హింసకు కంటతడి పెట్టిన ఎమ్మెల్యే రాగమయి



- ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుంది
- భారీ నిరసన ర్యాలీ తరలివచ్చిన వేలమంది విద్యార్థులు

**సత్తుపల్లి జూలై22(ప్రజా జ్యోతి)** ఏఐసీసీ,టీపీసీసీ పిలుపుమేరకు సత్తుపల్లి నియోజకవర్గంలో శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. పట్టణంలోని జె.వి.ఆర్ డిగ్రీ కళాశాల నుండి ప్రారంభమైన నిరసన ర్యాలీలో వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. అందరూ కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజ్ పై విద్యార్థులు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తుంటే, కేంద్ర ప్రభుత్వం విద్యార్థులను 22 మందిని బలి చేశారని,రక్తం పారే విధంగా కొడుతూ,కాళ్లు చేతులు తొక్కుతూ, విరగొడుతూ అలాంటి హృదయ వికార దృశ్యాలను చూసి ఆమె కంటతడి పెట్టుకుంది. శాంతియుతంగా వాళ్ల పోరాటాలు సాగిస్తుంటే విచక్షణ రహితంగా వాళ్ళను చిత్రహింసలు పెట్టడం పద్ధతి కాదని,

మిగతా 2 లో...

## ఐఎండిసి పనులు వేగవంతం చేయాలి



**కల్లూరు, జూలై 22, ప్రజాజ్యోతి** కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ మండల డెవలప్మెంట్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు పురోగతిపై జిల్లా కలెక్టర్ టి ఎస్ దివాకర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ నిర్మాణ పనులు నిర్దేశించిన గడుగులోగా పూర్తిచేసేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతంగా నిర్మాణాలు

మిగతా 2 లో...

# పర్యాటక అభివృద్ధి పనులను నిరంతరం ఫాలో అప్ చేయాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- పోడు పట్టాలపై క్షేత్ర స్థాయి విచారణ చేపట్టాలి
- పర్యాటక అభివృద్ధి పనులను సమన్వయంతో పూర్తి చేయాలి
- పోడు పట్టాలు, పెండింగ్ టూరిజం శాఖ అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** పోడు పట్టాలపై విచారణ కమీషన్ ద్వారా క్షేత్ర స్థాయి విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ సూచించారు. జిల్లాలో అటవీ హక్కుల పట్టాలు, పాలేరు సరస్సు అభివృద్ధి, వైరా రిజర్వాయర్ బండ్ అభివృద్ధి, పర్యాటక ప్రాజెక్టుల పురోగతి తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఐటిడిఏ భద్రాచలం పిఓ రాహుల్,డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్, కల్లూరు

మిగతా 2 లో...

## ఐఎండిసి పనులు వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

కొనసాగించాలని సూచించారు. నిర్మాణానికి సంబంధించిన మౌలిక వసతులు అవసరమైన అనుమతులు ఎదురవుతున్న సమస్యలపై అధికారులతో చర్చించి వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొని నిర్మాణం పనుల పురోగతిని కలెక్టర్ కు వివరించారు.

## కేకే కమిటీకి వినతి పత్రం అందజేసిన తెలంగాణ ఉద్యమకారిణి పోతురాజు రమాదేవి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఉద్యమకా కాలయాపన చేయకుండా తక్షణమే గుర్తింపు కార్డులు ఇవ్వాలి.ఉద్యమకారులకు అన్ని రాజకీయ పార్టీలు 20 శాతం అవకాశాలు కల్పించాలి.ముఖ్యంగా ఉద్యమ మహిళా నాయకులకు అన్ని రాజకీయ పార్టీల వాళ్లు నామినేటెడ్ పోస్టులు బి ఫామ్ లు అన్ని ఎలక్షన్స్ లో అవకాశాలు కల్పించాలి.ఉద్యమ మహిళలు ఆర్థికంగా ఎదగడానికి వడ్డీ లేని రుణాలు ఇవ్వాలి.ఉద్యమకారుల పిల్లలకు ఉచిత విద్యను అందించేలా ఏర్పాటు చేయాలి. ఉద్యమకారుల కుటుంబాలకు హెల్త్ కార్డులు ఇచ్చి వారికి ఆరోగ్య భద్రతను కల్పించాలి.ఉద్యమకారులకు అన్ని ప్రభుత్వ ఆఫీసులలో చట్టపరమైన అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ అధికారులు స్పందించి తక్షణమే వారికి పని చేసి పెట్టాలి.ఉద్యమకారులకు తగిన గుర్తింపు గౌరవం అన్ని ప్రభుత్వ అధికారుల దగ్గర అన్ని పార్టీలలో లభించాలి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాల పరిమితిలోనే కాలయాపన లేకుండా తక్షణమే అమలు చేయాలి.ప్రభుత్వం ఇస్తానన్న 250 గజాల స్థలంలో ఇల్లు కట్టించి ఇవ్వాలి.తదిత డిమాండ్లు ఉద్యమకారుల తరపున కేకే కమిటీకి పోతురాజు రమాదేవి అందించడం జరిగింది

# గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారితో ఖమ్మం అభివృద్ధి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి పూర్తయితే ఖమ్మం జిల్లా అభివృద్ధికి కొత్త దిశ లభిస్తుందని, ఆగస్టు 1 నుంచి ఖమ్మం, వైరా, సత్తుపల్లి ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్య గణనీయంగా తగ్గుతుందని రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్,సహకార,చేనేత,జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి దంసలాపురం వద్ద గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్‌ఓబీ) పనుల పురోగతిని పరిశీలించారు. అనంతరం అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి అసలు ప్రణాళికలో దంసలాపురం వద్ద ఎగ్జిట్ లేకపోయినా, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని దంసలాపురం, కల్లూరు, సత్తుపల్లి వద్ద ప్రత్యేక ఎగ్జిట్లు తీసుకొచ్చామని తెలిపారు. దంసలాపురం ఎగ్జిట్ రైల్వే వంతెన ఆధారంగా నిర్మించబడిందన్నారు.ఆగస్టు 1వ తేదీ నుంచి ఈ రహదారిపై వాహనాల రాకపోకలు ప్రారంభమైతే ఖమ్మం, వైరా, సత్తుపల్లి ప్రధాన పట్టణాల్లో ట్రాఫిక్ ఒత్తిడి గణనీయంగా తగ్గుతుందని చెప్పారు. ఏలూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి వైపు వెళ్లే దాదాపు 90 శాతం వాహనాలు ఈ జాతీయ రహదారినే వినియోగిస్తాయని తెలిపారు. ప్రజలకు ఈ విషయంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి భవిష్యత్తులో పరిశ్రమలు,వాణిజ్యం, ఉపాధి అవకాశా లకు పెద్ద ఎత్తున దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ రహదారి ద్వారా రాజమండ్రికి కేవలం రెండు గంటల్లో చేరుకోవచ్చని తెలిపారు. యాక్సెస్ కంట్రోల్డ్ హైవే కావడంతో జంతువులు, ఆటోలు, అనధికార క్రాసింగ్‌లు వంటి అంతరాయాలు లేకుండా సురక్షిత ప్రయాణం సాధ్యమవుతుందన్నారు. అమరావతి నుంచి భద్రాచలం మీదుగా జగదల్‌పూర్ వరకు నాలుగు లైన్ల జాతీయ రహదారి ప్రతిపాదన ఉందని తెలిపారు.మణుగూరు నుంచి ఏటూరునాగారం మీదుగా నాగపూర్ వెళ్లే జాతీయ రహదారి కూడా రానుందని చెప్పారు. కరీంనగర్– వరంగల్ నుంచి అమరావతికి వెళ్లే రహదారి పనులు కొనసాగుతున్నాయని,భూసేకరణ సమస్యలు ఉన్న ప్రాంతాల్లో మాత్రమే ఆలస్యం జరుగుతోందన్నారు.ఖమ్మం–అశ్వారావుపేట రహదారిని జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ)కి అప్పగించామని, నాలుగు లైన్ల విస్తరణకు కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా ఆమోదం తెలిపిందని, వెంటనే డీపీఆర్ సిద్ధం చేసి కేంద్రానికి పంపాలని అధికారులను ఆదేశించారు.ఖమ్మం ప్రవేశం నుంచి అశ్వారావుపేట వరకు ఎన్‌హెచ్‌ఏఐ నిబంధనల ప్రకారం మార్కింగ్ పూర్తి చేసి రహదారి పక్కన ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించాలని సూచించారు.తాను మంత్రి అయినప్పుడు ఖమ్మం జిల్లాలో ఒక్క సెంటీమీటర్ జాతీయ రహదారి కూడా లేదని, ప్రస్తుతం అన్ని దిశల్లో జాతీయ రహదారులు అభివృద్ధి చెందడం జిల్లాకు గర్వకారణమని అన్నారు.సమన్వయంతో అమరావతి రహదారికి సంబంధించిన సమస్యలను పరిష్కరించి జిల్లా పరిధిలో పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు.కామాంచికల్ మీదుగా ఇల్లెందు క్రాస్ రోడ్డును పొన్నెకల్ నుంచి అమరావతి రహదారికి రూ.120కోట్లతో అనుసంధానం చేస్తున్నామని, ఆ రహదారి పూర్తయితే ఇల్లెందు, వైరా ప్రాంతాల ప్రజలు ఖమ్మం నగరంలోకి రాకుండానే తమ గమ్యస్థానాలకు చేరుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.జాతీయ రహదారుల అనుసంధానంతో ఖమ్మం నగరానికి ఔటర్ రింగ్ రోడ్ తరహా వ్యవస్థ ఏర్పడిందని మంత్రి పేర్కొన్నారు. రోడ్లు,భవనాల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ప్రత్యేక ఔటర్ రింగ్ రోడ్ ఏర్పాటు చేయాలని ప్రయత్నించినా నిధుల కొరతతో సాధ్యం కాలేదని, ఇప్పుడు జాతీయ రహదారుల ద్వారానే ఆ లక్ష్యం నెరవేరిందన్నారు. ఈ జాతీయ రహదారి ప్రారంభంతో ఖమ్మం నగరం ట్రాఫిక్ రహితంగా మారుతుందని తెలిపారు.జాతీయ రహదారి నిర్మాణం కోసం తమ విలువైన భూములను అందించిన రైతులకు మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సహకారం వల్లే ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు వేగంగా పూర్తి దశకు చేరుకుందని, జిల్లా అభివృద్ధిలో రైతుల సహకారం చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు.ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా, ఆదర్శ నగరంగా తీర్చిదిద్దాలని మంత్రి సూచించారు.అవసరమైన చోట రోడ్ల విస్తరణ చేపట్టి ఫుట్ పాత్‌లు నిర్మించాలని, ఫుట్ పాత్‌లపై ఎలాంటి ఆక్రమణలు అనుమతించవద్దన్నారు. ఫుట్‌పాత్‌లపై ఉన్న వీధి వ్యాపారులకు పునరావాసం కల్పించిన తర్వాత మాత్రమే తొలగించాలని సూచించారు.విద్యుత్ స్తంభాలను తొలగించిన అనంతరం రోడ్ల విస్తరణ చేపట్టాలని, నగరంలో ప్రణాళికాబద్ధంగా పూల మొక్కలు, పండ్ల మొక్కలు నాటాలని అధికారులకు సూచించారు. ఖమ్మం ఇతర నగరాలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.గోదావరి జలాలను మున్నేరుకు తీసుకురావడం తన అదృష్టంగా భావిస్తున్నానని మంత్రి తెలిపారు. రాజీవ్ లింక్ కాలువ వద్ద షట్టర్లు మూసి బ్యాక్ వాటర్‌ను మంచుకొండ లెఫ్ట్ కాలువ ద్వారా మళ్లించడం వల్ల మున్నేరులో నీటి ప్రవాహం కొనసాగుతుందని, భవిష్యత్తులో ఖమ్మం నగరానికి తాగునీటి సమస్య ఉండదన్నారు.ప్రస్తుతం పాలేరు ప్రాజెక్టులో కేవలం 90 రోజుల త్రాగునీటి నిల్వ మాత్రమే ఉందని,నిపుణులు రానున్న నాలుగేళ్లు కరువు పరిస్థితులు కొనసాగే అవకాశముందని చెబుతున్న నేపథ్యంలో ప్రతి నీటి బొట్టును జాగ్రత్తగా వినియోగించాలని సూచించారు.జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్,సంబంధిత అధికారులు,మీడియా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి పనులను వేగంగా పూర్తి చేస్తున్నందుకు మంత్రి అభినందనలు తెలిపారు.జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ ఒక మంచి రహదారి ఏ గ్రామానికైనా,పట్టణానికైనా వంద రెట్లు అభివృద్ధిని తీసుకువస్తుందని అన్నారు. కొత్త రహదారులతో పాటు కొత్త అవకాశాలు, కొత్త సవాళ్లు కూడా వస్తాయని,వాటిని సమర్థంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు.రైతులకు సౌకర్యవంతమైన రాకపోకల కోసం అవసరమైన చోట అండర్‌పాస్‌లను త్వరితగతిన ఏర్పాటు చేస్తామని తెలిపారు.జాతీయ రహదారిపై వేగ పరిమితులను ఖచ్చితంగా అమలు చేస్తామని,ఎలాంటి ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి అందుబాటులోకి రావడంతో ఖమ్మం నగర ట్రాఫిక్ గణనీయంగా తగ్గుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు,అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్ దివ్య, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్,ప్రజా ప్రతినిధులు,సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులపై హింసకు కంటతడి పెట్టిన ఎమ్మెల్యే రాగమయి

(మొదటి పేజీ తరువాయి...)

అప్రజాసౌమ్య చర్యలను తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ప్రజల పక్షాన నిలుస్తుందని స్పష్టం చేశారు. విద్య ఉపాధి యువత భవిష్యత్తుకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని,ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే చర్యలను నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోడీ నిరంకుశ పాలనకు చరమగీతం పాడే సమయం దగ్గర పడిందని, విద్యార్థులు ఆధైర్య పడవద్దని, అండగా మేము ఉన్నామని ధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, గాదె చెన్నారావు,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, తోట సుజలా రాణి, బుక్కా కృష్ణవేణి, నియోజకవర్గ మండల పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్లు,కాంగ్రెస్ నాయకులు,విద్యార్థులు విరివిగా పాల్గొన్నారు.

## పర్యాటక అభివృద్ధి పనులను నిరంతరం ఫాలో అప్ చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్ లతో కలిసి బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమీక్షించారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో అటవీ భూములపై ఎలాంటి కొత్త ఆక్రమణలు జరగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అటవీ హక్కుల చట్టం ను పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.అర్హత లేని ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలను రద్దు చేసే ప్రక్రియలో తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలను అనుసరించాలని స్పష్టం చేశారు. పట్టాలు మంజూరు చేసే సమయంలో అనుసరించిన ప్రతి దశను రద్దు ప్రక్రియలో కూడా పాటించాలని, పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలలో ప్రాథమికంగా అర్హత లేని పట్టాలున్న గ్రామాల్లో వెంటనే గ్రామ స్థాయిలో విచారణ ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. అటవీ శాఖ, రెవెన్యూ శాఖ,గ్రామపంచాయతీ ప్రతినిధులు,స్థానిక గ్రామ,అటవీ హక్కు దారుల ప్రతినిధులు, ఇతర సంబంధిత శాఖల అధికారులతో విచారణ కమిటీని ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టాలని సూచించారు.విచారణలో ప్రధానంగా మూడు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు జారీ కావడం, ఒకే అటవీ భూమికి పలువురి పేర్లపై పట్టాలు జారీ కావడం, అసలు పట్టాదారు భూమిలో లేకపోయినా అతని పేరుతో పట్టా కొనసాగడం వంటి అంశాలపై గ్రామస్థాయిలో సమగ్ర విచారణ పూర్తి చేసి వచ్చే శుక్రవారం నాటికి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.పర్యాటక అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి.జిల్లాకు కేటాయించిన నిధులను పూర్తి స్థాయిలో వినియోగించి పర్యాటక అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వానికి లేఖలు రాయడం మాత్రమే కాకుండా సంబంధిత శాఖలతో నిరంతరం టెలిఫోన్ ద్వారా ఫాలో అప్ చేస్తూ అన్ని అనుమతులు, పరిపాలనా ప్రక్రియలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో పర్యాటక శాఖ పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులు, ప్రతి పనిని నిర్దేశిత గడువుల్లోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.శాఖల మధ్య సమన్వయంతో పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యేల సూచనల మేరకు పర్యాటక అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఏ పనికైనా అదనపు భూమి అవసరమైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.నీటిపారుదల శాఖ పరిధిలో ప్రభుత్వ భూమి అందుబాటులో ఉంటే శాఖల మధ్య సమన్వయంతో ఆ భూమిని పర్యాటక శాఖకు బదిలీ చేసే చర్యలు చేపట్టాలని తెలిపారు.శాఖల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల ఒక్క అభివృద్ధి పని కూడా నెలల తరబడి పెండింగ్‌లో ఉండే పరిస్థితి రాకూడదని స్పష్టం చేశారు.శాఖల మధ్య ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.బోనకల్,చింతకాని ముత్తారం పనులను వేగవంతం చేయాలి.బోనకల్ మండలంలోని పర్యాటక ప్రాజెక్టుకు స్థల సమస్య ఉన్నందున వెంటనే ప్రత్యామ్నాయ స్థలానికి సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని సూచించారు.చింతకాని,ముత్తారం సరస్సుల వద్ద పర్యాటక సౌకర్యాల అభివృద్ధికి అవసరమైన ఎన్‌వోసీలను నీటి పారుదల శాఖ త్వరితగతిన జారీ చేయాలని ఆదేశించారు.పర్యాటక అభివృద్ధి పనుల వల్ల సరస్సుల పూర్తి నీటిమట్టం, ఆయకట్టు, బండ్ భద్రతకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సాంకేతికంగా పరిశీలించి అనుమతులు ఇవ్వాలని పేర్కొన్నారు. పర్యాటక మౌళిక సదుపాయాల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను గుర్తించి పనులు చేపట్టాలని సూచించారు.నాణ్యత ప్రమాణాలలో రాజీ పడొద్దు.కొన్ని పర్యాటక అభివృద్ధి పనులను ఇతర ఇంజినీరింగ్ శాఖల ద్వారా అమలు చేయాల్సి ఉంటుందని, ప్రభుత్వ అనుమతులు వచ్చిన వెంటనే కాంట్రాక్టర్లతో ఒప్పందాలు కుదుర్చుకుని పనులు ప్రారంభించాలని తెలిపారు.టెండర్లు, ఒప్పందాలు పర్యాటక శాఖ ద్వారా నిర్వహించినప్పటికీ పనుల అమలు, వర్క్స్ రికార్డింగ్, నాణ్యత తనిఖీలు,ఎస్ఎస్ఆర్ రేట్ల ప్రకారం బిల్లుల నమోదు వంటి బాధ్యతలను సంబంధిత ఇంజినీరింగ్ శాఖలు నిర్వహించి పర్యాటక శాఖకు సమర్పించాలని ఆదేశించారు.ప్రతి పనిలో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు.పాలేరు, వైరా అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పాలేరు సరస్సు అభివృద్ధి పనులకు సంబంధించి సవరించిన అంచనాలు ప్రభుత్వానికి పంపినట్లు అధికారులు వివరించారు. వచ్చే వారం ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తామని, అప్పటిలోగా డిజైన్లు, కన్సల్టెన్సీ అంశాలు, పెండింగ్ సాంకేతిక సమస్యలను పూర్తిగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఉప ముఖ్యమంత్రి ఆదేశాలు,సాంకేతిక సాధ్యాసాధ్యాలను పరిగణనలోకి తీసుకొని వైరా రిజర్వాయర్ బండ్ వెంట చేపట్టనున్న అభివృద్ధి పనులకు సంబంధించిన అంచనాలు, సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించాలని అధికారులను ఆదేశించారు.సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో సాంకేతిక అంశాలను పరిశీలించి సాధ్యమైన అభివృద్ధి పనులను గుర్తించి త్వరితగతిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఎస్‌డీసీ సదానందం, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి,తహసీల్దార్లు,ఎంపిడివోలు,అటవీ, రెవెన్యూ, నీటి పారుదల,పర్యాటక శాఖల,సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మోదీ నిరంకుశత్వానికి రాహుల్ గాంధీ అరెస్టే నిదర్శనం

- తుంబూరు దయాకర్ రెడ్డి
- విద్యార్థుల, నిరుద్యోగుల భవిష్యత్తుతో కేంద్రప్రభుత్వం చెలగాటమాడుతుందని మండిపాటు
- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ప్రధాని మోదీ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్
- ఏదులాపురంలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం





**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** పోటీ పరీక్షల లీకేజీలతో దేశంలోని లక్షలాది మంది విద్యార్థుల, నిరుద్యోగ యువత జీవితాలను నాశనం చేస్తూ, వారి తరఫున ప్రశ్నిస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అక్రమంగా అదుపులోకి తీసుకోవడం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి మండిపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసినందుకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తక్షణమే తమ పదవులకు రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.రాహుల్ గాంధీ అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. సత్యనారాయణపురం రాంలీలా ఫంక్షన్ హాల్ నుండి ప్రధాన వీధుల గుండా ప్రదర్శనగా వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... పేపర్ లీకేజీల వల్ల కష్టపడి చదివిన విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతుంటే కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. బాధితుల పక్షాన నిలబడి న్యాయం చేయాలని ఆందోళన చేసిన రాహుల్ గాంధీపై పోలీసులు బలప్రయోగానికి దిగడం సిగ్గుచేటన్నారు. తక్షణమే ప్రధాని నరేంద్ర మోదీ, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని పట్టుబట్టారు. అరెస్టులకు, అక్రమ కేసులకు కాంగ్రెస్ శ్రేణులు భయపడేది లేదని, విద్యార్థులు, నిరుద్యోగుల హక్కుల సాధన కోసం రాహుల్ గాంధీ నాయకత్వంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, ఖమ్మం రూరల్ మండల, ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతుల వ్యవసాయ మోటార్లు చోరీ

- మండలంలో దొంగల బీభత్సం,ఆందోళనలో రైతులు

**తిరుమలాయపాలెం ప్రజాజోతి :**రైతన్నలు వ్యవసాయ పనులు మొదలు పెడుతున్న సమయంలో . కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు వ్యవసాయ మోటర్లు దొంగలించే పనులు పడ్డారు, తిరుమలాయపాలెం మండలం లోని బచ్చోడు గ్రామంలో. బుధవారం రామనబోయిన రామచంద్రు, తురక శివకృష్ణ, తురక వీరయ్య,అనే ముగ్గురు రైతులకు సంబధించిన మూడు వ్యవసాయ మోటార్లను.గుర్తు తెలియని వ్యక్తులు, చోరీ చేశారనీ రైతులు అందోళ రైతులన వ్యక్తం చేస్తున్నారు. ఈబుధవారం రోజు వ్యవసాయం నిమిత్తం నరుమడి కినీళ్లు పెడదాం అని ఉదయం తమ వ్యవసాయ బావుల వద్దకు వెళ్లి చూడగా మోటార్లు కనిపించలేదు. అని వారు తెలుపుతున్నారు,చోరీ స్థలంలో చిన్న ఆటో, ద్విచక్ర వాహనాల చక్రాల ఆనవాళ్లు ఉన్నట్లు రైతులు తెలుపుతున్నారు.దుండగులు వాహనాల్లో వచ్చి మోటార్లను తరలించి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపిన్నారు.

## తెలంగాణ జేఏసీ నూతన చైర్మన్ సన్మాన సభకు భారీగా తరలిరావాలి

- మందడి ఇజ్రాయిల్



**తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నూతన చైర్మన్ గా ఎన్నికైన తిరుమలాయపాలెం మండలానికి చెందిన హైకోర్టు సీనియర్ న్యాయవాది "గుండా కరుణాకర్ రెడ్డి" సన్మాన సభ ఈ నెల 25వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు తిరుమలాయపాలెం లోని శ్రీ సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్నట్లు, ప్రజా సంఘాల జేఏసీ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ మందడి ఇజ్రాయిల్ తెలిపారు. మండలంలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ భారీ సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. గుండా కరుణాకర్ రెడ్డి రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు చేపట్టడం తిరుమలాయపాలెం మండలానికి గర్వకారణమని, ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఆయనకు ఘన స్వాగతం పలికి సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పున్నం రాజశేఖర్, మాజీ సర్పంచ్ గడ్డికొప్పుల రాజు, బొబ్బ తదితరులు పాల్గొననున్నట్లు తెలిపారు.

## విద్యార్థులపై లాఠీచార్జి రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ

- మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ



**చింతకాని జులై 22 ప్రజాజ్యోతి :** ప్రజాస్వామ్యాన్ని అణచివేసే చర్యలను దేశ ప్రజలు సహించరు కన్నెబోయిన గోపి యాదవ్ శాంతియుత నిరసనలపై పోలీసు చర్యలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం: అంబటి వెంకటేశ్వరరావు.ఢిల్లీలో నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు లాఠీ చార్జి చేయడం,లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ అగ్రనేతలను అదుపులోకి తీసుకోవడాన్ని నిరసిస్తూ చింతకాని మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కన్నెబోయిన గోపి యాదవ్,మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు మడిపల్లి భాస్కర్ మాట్లాడారు.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కన్నెబోయిన గోపి యాదవ్ మాట్లాడుతూ,దేశ భవిష్యత్తును నిర్ణయించే పోటీ పరీక్షల్లో పారదర్శకత లేకపోవడం లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడటమేనని అన్నారు.నీట్ పేపర్ లీకేజీపై సమాధానం చెప్పాల్సిన కేంద్ర ప్రభుత్వం సమస్యను పరిష్కరించకుండా ప్రశ్నిస్తున్న విద్యార్థులపై లాఠీచార్జికి పాల్పడడం,వారికి అండగా నిలిచిన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని విమర్శించారు. ప్రజల తరఫున ప్రశ్నించే గొంతుకలను అణచివేసే ప్రయత్నాలు ఎంత చేసినా కాంగ్రెస్ పార్టీ వెనక్కి తగ్గదని స్పష్టం చేశారు.అంబటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ,ప్రజాస్వామ్య దేశంలో శాంతియుత నిరసనలు నిర్వహించడం ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నాలను బలవంతంగా అడ్డుకోవడం, ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి, ప్రజాస్వామ్య విలువలకు పూర్తిగా విరుద్ధమన్నారు. రాజకీయ విభేదాలను అణచివేతతో కాకుండా ప్రజాస్వామ్య పద్ధతుల్లో పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించారు.అనంతరం మడుపల్లి భాస్కర్ మాట్లాడుతూ,విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేస్తుందని తెలిపారు. ప్రజల హక్కుల కోసం, యువత భవిష్యత్తు కోసం చేపట్టిన ఈ ఉద్యమం మరింత బలోపేతమవుతుందని, ప్రజల సంపూర్ణ మద్దతుతో కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడతామని అన్నారు.ఈ సందర్భంగా ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన పోలీసు చర్యలను,రాహుల్ గాంధీ అరెస్టును, కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ నాయకులు నినాదాలు చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టే ప్రతి ఉద్యమానికి ప్రజలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు కొప్పుల గోవిందరావు,అబ్దుల్ నవి, చింతకాని దేవాలయ కమిటీ చైర్మన్ యండపల్లి శ్రీనివాసరావు, వందనం సర్పంచ్ ఆవుల నాగేశ్వరరావు, కంచం కోటేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బసవయ్య, పాతర్లపాడు మాజీ ఎంపీటీసీ బొర్రా ప్రసాద్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కంచుమూర్తి రామకృష్ణ, మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ సట్టు వెంకటేశ్వర్లు, మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్కే కాసిం,మండల ఎస్ఐఆర్ ఇన్‌చార్జి తిరుపతి యాదయ్య,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బొల్లికొండ రామారావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వనం చెన్నప్ప, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే పాషా,పంది మురళీకృష్ణ, నెల్లూరి కోటేశ్వరరావు, చింతకాని గ్రామ శాఖ అధ్యక్షుడు ఎస్.కె.అబ్దుల్ మసీద్, నాగులవంచ దేవాలయ మాజీ కమిటీ చైర్మన్ నారగాని శ్రీనివాసరావు, కొర్లపాటి అంజి, తడికమళ్ల రమేష్, చిర్ర సుబ్బయ్య,మదుపల్లి శ్రీనివాసరావు,జాడ సుధాకర్, బొర్రా శేషగిరి,పగడాల రాధాకృష్ణమూర్తి, దేశబోయిన వెంకటేశ్వర్లు, కర్రి వెంకటేశ్వర్లు, రాముల శ్రీనుతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తహశీల్ కార్యాలయంను తనిఖీ చేసిన ఆర్డీవో



**నేలకొండపల్లి, జూలై 22 ప్రజా జ్యోతి :**స్థానిక తహశీల్ కార్యాలయంను ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్ బుధవారం తనిఖీ చేశారు. కార్యాలయం లో పలు రికార్డులను పరిశీలించారు. వివిధ అంశాల పై రెవిన్యూ అధికారులకు పలు సూచనలు చేశారు. మండలం లో సర్ కార్యక్రమంలో డిజిటలైజేషన్ లో జిల్లాలోనే ఆదర్శంగా నిలవటం పై సంతృప్తిని వ్యక్తం చేశారు. బిఎల్వోల కృషిని ప్రశంసించారు. 16 గ్రామపంచాయతీలలో నూరు శాతం పూర్తి చేసిన సందర్భంగా వారిని ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలోనే నేలకొండపల్లి మండలం 94.13 శాతం పూర్తి చేశారని.. గడువు కంటే ముందే నూరు శాతం పూర్తి చేసి జిల్లాలోనే నేలకొండపల్లి మండలం ను ఆదర్శంగా నిలవాలని సూచించారు. సర్ కార్యక్రమంలో విధులు నిర్వహిస్తున్న ప్రతీ ఒక్కరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి తహశీల్దార్ పి.రాంప్రసాద్. డిప్యూటీ తహశీల్దార్ కనకం నరసింహారావు, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఆలస్యం మధుసూధన్రావు, సుందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



**నేలకొండపల్లి ,ప్రజా జ్యోతి** రాహుల్ గాంధీ అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ బుధవా రం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. మోడీ దిష్టిబొమ్మ ను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు... మోడీ నిరంకుశతత్వం కు తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న ప్రధాని మోడీ, విద్యాశాఖ మంత్రి లు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ సీతారాములు, మం డల అధ్యక్షుడు కొడాలి గోవిందరావు, జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, బొండయ్య, మేకల వెంకటేశ్వర్లు, చెరుకుపల్లి రాజేష్, కొత్తపల్లి నవీన్, గరిడేపల్లి రామారావు, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ హెచ్ఎం భాస్కర్ రావు మృతి



**నేలకొండపల్లి, జులై 22 ప్రజా జ్యోతి :** మండలం లోని చెరువుమాధారం గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రభుత్వ "పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రేపాల భాస్కర్రావు (86) మృతి చెందారు. మండలం లోని బుద్దారం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా పని చేసి పదవీ విరమణ పొందారు. ఇటీవల అనారోగ్యంతో భాదపడుతూ బుధవారం మృతి చెందాడు. ఆయన మృతదేహం ను స్వగృహం చెరువుమాధారంలో అంత్యక్రియలు నిర్వహించారు. పలువురు ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మృతదేహం ను సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు.

## బిఎల్ఏ లతో సమావేశం నిర్వహించిన జిల్లా బిఆర్ఎస్ నాయకుడు మంకెన రమేష్



**చింతకాని జులై 22ప్రజాజ్యోతి :** మండలంలో గాంధీనగర్,బొప్పారం గ్రామాల్లో బిఎల్ఎ లతో మీటింగ్ నిర్వహించటం జరిగినది. ఈ సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు మంకెన రమేష్ మాట్లాడుతూ ఓటర్ జాబితాలో ప్రతి పౌరుడికి ఓటు నమోదు చేసే విధంగా బిఎల్ ఏ లు కృషి చేయాలని కోరడం జరిగింది ప్రజలందరూ భాగస్వాములు అయ్యే విధంగా కృషి చేయాలి బిఆర్ఎస్ పార్టీ మండలంలో అన్ని గ్రామాల్లో ప్రతి పౌరుడికి ఓటు ఉండే విధంగా కృషి చేయాలని కోరడం జరుగుతుంది (ఎస్ఐఆర్ )ప్రోగ్రాంలో బిఎల్ఓ కి సహకరించాలని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు బొడ్డు వెంకట రామారావు బొప్పారం సర్పంచ్ రహీం తుల్లా మాజీ సర్పంచ్ షేక్ సిలార్ సాబ్ కాలింగ్ డేవిడ్ తునికిపాటి పూర్ణచంద్రరావు గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ చెలికేసి వెంకటేశ్వర్లు, బత్తుల కొండలు,మేకల ప్రసాద్, బిఎల్ఏ లు గురుజాల సంజీవరావు,చలవాది లక్ష్మణ్,లింగం అశోక్, షేక్ జావిద్,యాదా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ప్రత్యేక పూజలు

- నాగులవంచలో శ్రీ విఘ్నేశ్వర స్వామివారికి ఉండ్రాళ్ళ కార్యక్రమం



**చింతకాని జులై 22ప్రజాజ్యోతి :** రాష్ట్రంలో గత కొంతకాలంగా వర్షాలు లేక రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని నాగులవంచ గ్రామస్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి – శ్రీనివాసరావు దంపతుల ఆధ్వర్యంలో గ్రామ అఖిలపక్ష నాయకులు, భక్తులు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు ఏకమై గ్రామ దేవతలను భక్తిశ్రద్ధలతో కొలిచారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా తొలి రోజు శ్రీ విఘ్నేశ్వర స్వామివారికి ఉండ్రాళ్ల మహోత్సవం నిర్వహించి ప్రత్యేక పూజలు,హారతులు సమర్పించారు.గ్రామంపై దేవుని కటాక్షం ఉండి సమృద్ధిగా వర్షాలు కురవాలని, రైతుల కష్టాలు తొలగి పంటలు సమృద్ధిగా పండాలని భక్తులు మనసారా ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో గ్రామ అఖిలపక్ష నాయకులు,భక్తులు, గ్రామ పెద్దలు, మహిళలు,యువకులు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు,ప్రజలు,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 16 పంచాయతీలు నూరు శాతం డిటిటలైజేషన్

- 94.13 శాతం పూర్తి ఆదర్శంగా నిలిచిన బీఎల్ వోలు



**నేలకొండపల్లి, జూలై 22 ప్రజా జ్యోతి :** మండలం లోని 16 గ్రామ పంచాయతీలు సర్ కార్యక్రమం ను నూరు శాతం పూర్తి చేసి ఆదర్శంగా నిలిచినట్లు తహశీల్దార్ పి.రాంప్రసాద్ తెలిపారు. మండలం లోని వివిధ గ్రామాలలో సర్ కార్యక్రమం ను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...సర్ పక్రియ లో మండలం ను జిల్లాలో ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేసిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మిగిలిన పంచాయతీ లలో కూడ నూరు శాతం పూర్తి చేయాలని బీఎల్వోలకు సూచనలు చేసినట్లు పేర్కొన్నారు. బుధవారం నాటికి 94.13 శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లా లోనే మండలం ప్రధమ స్థానం లో నిలిపేలా శరవేగంగా పూర్తి చేస్తున్న బీఎల్వోలకు అందుకు సహకరిస్తున్న బీఎల్ లకు కృతజ్ఞతలు తెలిపారు. గడువు లోపే ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. బీఎల్ లు విధిగా యూనిఫామ్, టోపి తప్పకుండా ధరించాలని సూచించారు. మండలం లోని వివిధ గ్రామాలలో బీఎల్వే, బీఎల్ఎ లతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. నూరు శాతం పూర్తి చేసేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ సుందర్ సింగ్, ఆయా జీపీవోలు, పంచాయతీ కార్యదర్శి లు, బీఎల్వోలు, బీఎల్ లు పాల్గొన్నారు.

## కస్తూరిబా గాంధీ పాఠశాలో సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి మున్నా నాగేశ్వరరావు



**కామేపల్లి జూలై22 ప్రజా జ్యోతి** కామేపల్లి మండలం పాత లింగాల గ్రామంలో ఉన్న కస్తూరిబా పాఠశాలను ఈరోజు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సర్వే చేసి పరిశీలించడం జరిగింది కేజీబీవీ పాఠశాలలో బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ చేస్తూ ఉండటం వల్ల విద్యార్థిని విద్యార్థులకు సౌకర్యాలు సక్రమంగా లేక ఇబ్బందులు పడుతున్నారు వెంటనే బిల్డింగ్ నిర్మాణం పూర్తి చేయాలని కోరడం జరిగింది ఆ పాఠశాలలో 350 మంది విద్యార్థులు ఉండాల్సిందిగా ఇప్పటికీ 20060 మంది మాత్రమే ఉన్నారని అకామిడేషన్ సరిపడలేక అడ్మిషన్ తీసుకోలేకపోతున్నారని ఆ పాఠశాలలో టీచర్లు 15 మంది ఉన్నారు వారికి శ్రమకు తగ్గ వేతనం ఇవ్వట్లేదని సమయానికి వేతనాలు ఇవ్వాలని నిత్యావసర సరుకుల టెండర్ల ద్వారా రాకుండా ప్రభుత్వమే క్వాలిటీ సరుకులు సరఫరా చేయాలని పిల్లలకు ఇప్పటివరకు యూనిఫామ్ డ్రస్సులు ఇవ్వలేదని అక్కడున్న ఉపాధ్యాయులకు కాలనీ ఏర్పాటు చేసి వారిని అక్కడే ఉండేటట్లు చూడాలని వారు కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ జిల్లా నాయకురాలు పి రమ్య మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్ రెడ్డి బాదావత్ శ్రీను రాయల సత్యనారాయణ మంచి అంజయ్య ఏర్పుల శాంతయ్య రాయల నరేష్ పొద్దుటూరి అనంతరాములు తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజి ఎమ్మెల్యే రాములు నాయక్



**కారేపల్లి, జూలై 22, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని చీమలపాడు, పాటిమీద గుంపు గ్రామాల్లో వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ బుధవారం విస్తృతంగా పర్యటించారు. పాటిమీద గుంపు గ్రామానికి చెందిన సొసైటీ డైరెక్టర్ ఆర్.ఎం.పి పోతురాజు రమేష్ తండ్రి పోతురాజు కృష్ణయ్య దశదిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. అంతకు ముందు చీమలపాడు గ్రామానికి చెందిన పాటి కోటయ్య అనారోగ్యంతో ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇటీవల మరణించిన బసవ రాంబాబు చిత్ర పటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులును ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట వైరా మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, సొసైటీ వైస్ చైర్మన్ సర్పంచ్ ధారావత్ మంగీలాల్, మాజీ ఎంపీటీసీ ధరంసొత్ శంకర్, మాజీ సర్పంచ్ లు మాలోత్ కిషోర్, బానోత్ శంకర్, మౌనిక, రాంజీ, మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్, నాయకులు పాటి శ్రీను, అజ్మీర భిక్కు లాల్, బానోత్ ప్రసాద్, వీరబాబు, దారావత్ ఫూల్సింగ్, ఇస్లావత్ రాజాకుమార్, శీలంశెట్టి రాంబాబు, వెంకన్న, పాటి రమేష్, గుగులోతు హారు, భూక్య రాంకిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## మధిర వ్యవసాయ మార్కెట్ యార్డులో కేంద్రీకృత కమ్యూనిటీ కిచెన్‌ను పరిశీలించిన ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు



**మధిరప్రజా జ్యోతి** స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన కేంద్రీకృత కమ్యూనిటీ కిచెన్ (సెంట్రల్ లైసెడ్ కమ్యూనిటీ కిచెన్) ను వ్యవసాయ మార్కెట్ కమిటీ మధిర చైర్మన్ బండారు నరసింహారావు శామ్యూల్ పాల్ మధిర మున్సిపల్ కమిషనర్ తో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కిచెన్‌లో జరుగుతున్న వంట ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించి, ఆహార తయారీలో పాటిస్తున్న నాణ్యత ప్రమాణాలు, పరిశుభ్రత, ఆహార భద్రత చర్యల గురించి హెచ్‌కేఎం చారిటబుల్ ఫౌండేషన్ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలకు వండిన ఆహారాన్ని ఎలా రవాణా చేస్తున్నారో, సమయానికి విద్యార్థులకు చేరే విధంగా అనుసరిస్తున్న పంపిణీ వ్యవస్థ, వంటశాలలో పాటిస్తున్న పారిశుద్ధ్య ప్రమాణాలు, వ్యర్థాల నిర్వహణ ( వేస్ట్ మేనేజ్మెంట్ ), పరిశుభ్రమైన వంటశాల నిర్వహణ, ఆహార భద్రతకు తీసుకుంటున్న చర్యలపై హెచ్‌కేఎం అధికారులు వివరించారు.ఈ సందర్భంగా చైర్మన్ బండారు నరసింహారావు ఈ కేంద్రీకృత కమ్యూనిటీ కిచెన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన, పోషకాహారం సమయానికి అందే అవకాశం కలుగుతుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా మధిర పరిసర ప్రాంతాల్లోని సుమారు 50,000 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అల్పాహారం / ఆహార పంపిణీ చేయనున్నట్లు అధికారులు వివరించారని చెప్పారు. అలాగే అత్యాధునిక వంట సౌకర్యాలు, శాస్త్రీయ పద్ధతిలో ఆహార తయారీ, పరిశుభ్రమైన ప్యాకింగ్, వేగవంతమైన రవాణా వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలుకు ఈ కిచెన్ ఎంతో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌కేఎం చారిటబుల్ ఫౌండేషన్ అధికారులు, మార్కెట్ కమిటీ అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి

- మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి





**పాలేరు ఆర్.సీ జూలై22 ప్రజా జ్యోతి** కూసుమంచి మండలంలోని కూసుమంచి రైతువేదికలో ఎల్నినో ప్రభావం ,వర్షాభావ పరిస్థితులు మరియు వాటి వల్ల వ్యవసాయ రంగంపై ఏర్పడే ప్రభావాల పై తదుపరి కార్యాచరణ రూపకల్పన పై మండల స్థాయి సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈసమావేశంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి మాట్లాడుతూ రైతులకు ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వరి సాగు చేయవద్దని , తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. ఇప్పటికీ కూసుమంచి మండలంలో 53% లోటు వర్షపాతం ఉందని, ఇటువంటి పరిస్థితులలో స్వల్ప కాలిక ప్రత్యామ్నాయ పంటలు ఎంపిక చేసుకోవడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని రైతులకు అవగాహన కల్పించారు. రేపటినుండి గ్రామస్థాయిలో రైతులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ ప్రతి సోమవారం వ్యవసాయ అనుబంధ శాఖలు సంయుక్తంగా రైతులకు ఆ వారానికి తీసుకోవలసిన జాగ్రత్తలు వివరిస్తూ సలహా పత్రాన్ని అందిస్తారని తెలిపారు. ఈ ఎనిమిది శాఖల సమన్వయంతో రైతులకు ఉద్యానవన శాఖ, విద్యుత్ శాఖ, నీటి పారుదల శాఖ, పశుసంవర్ధక శా ఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ,విద్యు తు శాఖ , ఉపాధి హామీ మరియు పశుసంవర్ధక శాఖ అధికారులు తమ తమ శాఖల కార్యాచరణ ప్రణాళికలను వివరించారు. అలాగే అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని నిర్ణయించారు. గ్రామ సర్పంచులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎన్.ఎం.యు లో 36 మంది ఆర్టీసీ ఉద్యోగుల చేరిక



**సత్తుపల్లి జూలై22(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి డిపోకు చెందిన 36 మంది ఇతర సంఘాలకు చెందిన ఉద్యోగులు, నేషనల్ మజ్దూర్ యూనియన్ లో చేరారు. బుధవారం స్థానిక కళాభారతి నందు నేషనల్ మజ్దూర్ యూనియన్ డిపో కమిటీ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు హాజరైనారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి మౌలానా మాట్లాడుతూ,సత్తుపల్లి డిపోలో ఇతర యూనియన్ల నుండి అధిక సంఖ్యలో నేషనల్ మజ్దూర్ యూనియన్ లో ఉద్యోగులు చేరటం ఆనందదాయకమని అన్నారు. రాష్ట్రంలో ఎలక్ట్రిక్ బస్సులు అధికంగా ఉండటం వలన, ఉద్యోగులకు రిక్రూట్మెంట్ లేకుండా పోయినది అని అన్నారు. దీనివలన ఉన్న ఉద్యోగులపై ఒత్తిడి అధికంగా ఉందని అన్నారు.మహాలక్ష్మి స్కీం అమలులోకి వచ్చిన దగ్గరనుంచి ఉద్యోగులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారు అని,ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగుల శ్రేయస్సు కొరకు నిరంతరం ఉద్యమించే నేషనల్ మజ్దూర్ యూనియన్ ను ప్రతి ఒక్కరూ ఆదరించాలని ఆయన కోరారు. ఇట్టి సమావేశంలో టి.ఎం.యు ఎస్ డబ్ల్యూ ఎఫ్, ఐ ఎన్ టి యు సి, ఈ యు సంబంధించిన 36 మంది కార్మికులు నేషనల్ మజ్దూర్ యూనియన్ లో స్వచ్ఛందంగా చేరినారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కామ్రేడ్ సత్యం, కె ఎస్ పాల్, సీ యన్ కృష్ణ, ఖమ్మం రీజినల్ సెక్రెటరీ ఎల్ ఆర్ కె రావు, అధ్యక్షులు గఫార్, డిపో కార్యదర్శి బాలస్వామి పాల్గొన్నారు.

## డిల్లీ నీట్ విద్యార్థుల పోరుకు మద్దతు

- కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన సీపీఎం నేతలు
- కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్

**వేంసూరు,జూలై22ప్రజాజ్యోతి :** డిల్లీ లో నీట్ పరీక్షా పత్రాల లీకేజ్ పై జరిగిన విద్యార్థుల,యువకుల పోరాటానికి సీపీఎం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండల కేంద్రంలో ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జిని నిరసిస్తూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ ను దగ్ధం చేసి నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కమిటి సభ్యులు మల్లూరు చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సభలో పాల్గొన్న సిపిఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి,మండల కార్యదర్శి అర్వపల్లి జగన్మోహన్ రావు లు మాట్లాడుతూ నీట్ ప్రశ్నాపత్రం లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు శాంతియుతంగా చేపట్టిన పార్లమెంట్ మార్చ్ పై కేంద్ర పోలీసు బలగాలు లాఠీచార్జి చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని ఖండించారు.2014 నుంచి ఇప్పటివరకు బీజేపీ పాలనలో అనేక పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీలు చోటుచేసుకున్నాయని, కోట్లాది మంది విద్యార్థుల భవిష్యత్తు కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. ఈ ఏడాది నీట్ పరీక్షా లీకేజీ కారణంగా సుమారు 32 లక్షల మంది విద్యార్థులు తీవ్ర అనిశ్చితికి గురయ్యారని, పలువురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయినా కేంద్ర ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించలేదని విమర్శించారు.ప్రశ్నాపత్రాల లీకేజీలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని కోరుతూ పర్యావరణవేత్త, సామాజిక కార్యకర్త, రామన్ మెగసెసే అవార్డు గ్రహీత సోనమ్ వాంగ్ చుక్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను పట్టించుకోకుండా, అనంతరం ఆయనను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని పేర్కొన్నారు.విద్యార్థులు చేపట్టిన న్యాయమైన పోరాటంపై లాఠీచార్జి చేయడం బీజేపీ ప్రభుత్వ నియంతృత్వ వైఖరికి నిదర్శనమని, ఈ చర్యను సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్ల సాధనకు సిపిఎం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో: పార్టీ సీనియర్ నాయకులు అర్వపల్లి గోపాలరావు, కొత్తా సత్యనారాయణ,ఎండిమండల వెంకటేశ్వరరావు,మోరంపూడి వెంకటేశ్వరరావు,అర్వపల్లి వెంకటేశ్వరరావు,కావూరి సుదర్శన్,పుచ్చకాయల వెంకటేశ్వరరావు,కొత్తా అప్పారావు,ఎలిగినేని రాంబాబు, బేతిని నాగేశ్వరరావు,చెన్నయ్య,రావుల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



## రాహుల్ గాంధీపై దాడి ప్రజాస్వామ్య వాదులు ఖండించాలి

- బానోత్ రామ్మూర్తి నాయక్, తోటకూరి రాంబాబు



**కారేపల్లి, జూలై 22, ప్రజా జ్యోతి:** నీట్ పేపర్ ల లికేజీలకు బాధ్యతవహిస్తూ, కేంద్ర మంత్రి ధర్మేంద్రప్రధన్ రాజీనామా చేయాలనీ ప్రశాంతంగా నిరసనవ్యక్తం చేస్తున్న లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీపై విద్యార్థుల పై జరిగిన దాడి ప్రజాస్వామ్యం పై జరిగిన దాడి అని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, బానోత్ రామ్మూర్తినాయక్, సింగరేణి మండల అధ్యక్షలు తోటకూరి రాంబాబుఅన్నారు, దాడికి నిరసనగా సింగరేణి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ లో బుధవారం జరిగిన కార్యక్రమం లో వారు మాట్లాడుతూ ప్రశాంతంగా నిరసన వ్యక్తం చేస్తున్నటువంటి నాయకులపై అధికార బిజెపి పార్టీ లాఠీచార్జి చేయించడం హేమమైన చర్య అని వారన్నారు, ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు గూగులోత్ భీముడునాయక్,విష్ణువర్ధన్ రెడ్డి, అడ్డగోడ ఐలయ్య, పెద్దబోయేన ఉమశంకర్, సర్పంచ్ లు మేదరి టోనీ,పూసం ఎల్లయ్య, మోతి వీరాస్వామి, వెంకటేశ్వర్లు, భూక్యా రంజిత్ కుమార్, దండు ప్రవీణ్ కుమార్, హనుమంతరావు, నాయకులు దేగల ఉపేందర్,చయదేవి, రాములు,హనీఫ్,యకూబ్, షఫీ,ముజ్జు,నారాయణ,రాహుల్, రవీందర్, హేమ్లా,గోపాల్ తాజుద్దీన్, కిషోర్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అల్పాహారం ట్రయల్ రన్ ప్రారంభం

- ప్రారంభించిన కళాశాల ప్రిన్సిపాల్ లింగమనేని నళిని శ్రీ



**బోనకల్, జూలై 22 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోనీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం అల్పాహారం పథకం ట్రయల్ రన్ ను కళాశాల ప్రిన్సిపాల్ లింగమనేని నళిని శ్రీ ప్రారంభించారు. దీనిలో భాగంగా కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు అల్పాహారం గా పూరీ ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ లింగంమనేని నళిని శ్రీ మాట్లాడుతూ.. విద్యార్థులందరూ కూడా ప్రభుత్వం అందించే అల్పాహారం భుజించి, ఆరోగ్యవంతంగా ఉండి, మంచిగా చదువుకొని మంచి మార్కులు తెచ్చుకుని, ఉత్తమ ఫలితాలు సాధించి మీ కుటుంబానికి, కళాశాలకు , మీ ఊరుకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని పేర్కొన్నారు. విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసులే నేరస్తులా.... చట్టం ఖాకీలకు చుట్టమా

- వేంసూరు మండలంలో పేకాట స్థావరాలు దాడిలో ఏమి జరిగింది



**వేంసూర్, జూలై 22 ప్రజా జ్యోతి** మండలంలో కంచపర్తి మరియు అమ్మపాలెం గ్రామ సరిహద్దుల్లో వేంసూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై కవిత పేకాట స్తావరాలపై దాడి చేసి కొందరిని పట్టుకోవడం జరిగింది ఇదే పాఠకులకు తెలిసిన విషయమే అయితే జరిగిన వాస్తవం ఏముంది పోలీసులు నిజాలు దాస్తున్నారా అనేది అర్థం కాని పరిస్థితిలో మండల ప్రజలు వాపోతున్నారు మొత్తానికి ఆ దాడిలో ఏం జరిగిందో తెలియాల్సిన అవసరం ఉంది కొన్ని టీవీ ఛానల్ లో ప్రత్యేకంగా కొన్ని వీడియోలు చూపిస్తూ సదరు కానిస్టేబుల్ కూడా ఎ పేకాట ఆడుతుండగా దొరికినట్టు చూపిస్తున్నారు పోలీసులు నేరస్థులు అయితే ఎలా అది సదురు కానిస్టేబుల్ ని ఈ దాడి నుండి తప్పించడానికి ప్రయత్నం చేస్తున్నారా అనేది చాలామంది అంటున్నారు అసలు నిజాలు ఏమిటి మరికొద్ది రోజుల్లో బయటకు రావాల్సి ఉంది నిజంగానే ఒక కానిస్టేబుల్ తను కూడా పాల్గొన్నాడా లేక టీవీ ఛానల్ వేరే పాత వీడియో పదేపదే చూపిస్తూ పోలీసులను నేరస్తులు చేస్తున్నారా ఇది ఎంత వరకు నిజమైన విషయం మొత్తానికి ఖాకిలకు చట్టం చుట్టము కాదు నేరస్తులు ఎవరైనా దానికి శిక్ష అర్హులే వాస్తవానికి ఒక ప్రత్యేక హోదాను కొనసాగిస్తూ నేరస్థులని పట్టుకుని ఒక మంచి పని కొనసాగిస్తున్న ఇలాంటి కానిస్టేబుల్ పేకాట స్థావరాలువెళ్లి పేకాట ఆడుతుంటే ఇది ఊహించదగ్గ విషయము కాదు ఇది ఆశ్చర్యకరమైన విషయం ఎందుకంటే పోలీసుల గౌరవానికి ఇది మచ్చ తెచ్చే విషయం మా కానిస్టేబుల్ కాదంటూ పోలీసు వారు అతనే మా వీడియోలు మా దగ్గర ఉన్నాయి అంటూ టీవీ వారు ఇలా ఎవరికి వారు వారి వాదనలు వినిపిస్తున్నారు మొత్తానికి నిజమనేది తెలియాల్సి ఉంది.

## దమ్ము ఫుల్ వీల్స్, ఆఫ్ వీల్స్ చక్రాలతో ట్రాక్టర్లు రోడ్లపైకి రావొద్దు

- ప్రజా వినియోగం కోసం నిర్మించిన రోడ్లను కాపాడుకోవడం అందరి బాధ్యత
- ట్రాక్టర్ యజమానులు రైతులు జాగ్రత్తలు పాటించాలి
- కూసుమంచి ఎస్.ఐ నాగరాజు



**పాలేరు ఆర్.సీ జూలై 22 ప్రజా జ్యోతి** వ్యవసాయ పనుల నిమిత్తం ఇనుప దమ్ము చక్రాలు అమర్చిన ట్రాక్టర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రధాన రహదారులపైకి తీసుకు రావద్దని కూసుమంచి ఎస్.ఐ నాగరాజు బుధవారం ఒక ప్రకటనలో రైతులను, ట్రా క్టర్ యజమానులను కోరా రు.ఈ సందర్భంగా ఎస్. ఐ. నాగరాజు మాట్లాడు తూ పొలం పనుల కోసం ట్రాక్టర్లకు దమ్ము చక్రాలను ఉపయోగించడం సహజమే అయినప్పటికీ, ఆ పనులు పూర్తి కాగానే వాటిని తొలగించి సాధారణ టైర్లతోనే రోడ్లపైకి రావాలని స్పష్టం చేశారు. ఇనుప చక్రాల రాపిడి వల్ల ప్రభుత్వాలు కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించేతారురోడ్లుతీవ్రంగా ధ్వంసమవుతున్నాయని అన్నారు. రహదారులు పాడైపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడటమే కాకుండా, ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందని ఎస్.ఐ పేర్కొన్నారు. ప్రజల రవాణా సౌకర్యార్థం ఏర్పాటు చేసిన రోడ్లను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కాబట్టి రైతు సోదరులు, ట్రాక్టర్ యజమానులు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్.ఐ నాగరాజు స్పష్టం చేశారు.

## నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి

- ఎంపీడీవో రమాదేవికి సర్పంచ్ మందా కరుణ ఆధ్వర్యంలో వినతిపత్రం



**బోనకల్, జూలై 22 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని గోవిందపురం (ఎల్) గ్రామంలో ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ గ్రామ సర్పంచ్ మందా కరుణ ఆధ్వర్యంలో బుధవారం ఎంపీడీవో రురావత్ రమాదేవికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మందా కరుణ మాట్లాడుతూ... గ్రామంలో పలువురు నిరుపేద కుటుంబాలు ఒకే ఇంట్లో రెండు, మూడు కుటుంబాలు కలిసి నివసిస్తూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మరికొందరు తాత్కాలిక గుడిసెలు, తడికలతో నిర్మించిన నివాసాల్లో జీవనం సాగిస్తున్నారని చెప్పారు. వర్షాకాలంలో వారి పరిస్థితి మరింత దయనీయంగా మారుతోందని, భారీ వర్షాలు కురిస్తే గుడిసెలు కూలిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి, ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద పక్కా ఇళ్లు మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కారంగుల చంద్రయ్య, మాజీ ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీత, వార్డు సభ్యులు ముత్తారపు రవి, మంద జాను, కళ్యాణపు కిరణ్ కుమార్, పసుపులేటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# చాపల పెంపకం పై మత్స్యకారులకు అవగాహన సదస్సు








- ముఖ్య అతథిగా డాక్టర్. ఎం. శ్యాం ప్రసాద్

**పాలేరు ఆర్.సీ జూలై 22 ప్రజా జ్యోతి** మత్స్య పరిశోధన స్థానం పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో మత్స్య శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు వారి సహకారంతో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి, న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో తెలంగాణ షెడ్యూల్డ్ ట్రైబ్ షెడ్యూల్డ్ క్యాస్ట్ మత్స్య కారులకు జరుగుతున్న జలాశయాలలో చేపల పెంపకం యాజమాన్య పద్ధతులు అను అంశంపై 3 రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం మొదటి రోజు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ ఎం. శ్యాంప్రసాద్ మాట్లాడు తూ రోజు రోజుకు మంచినీటి చేపలకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ భారీగా పెరుగుతా వుంది ఎందుకంటే చేపలలో చౌకగా లభించే మాంసాకృతులు, ఏమైనో ఆమ్లాలు, విటమిన్లు మరియు మంచి కొవ్వు పదార్థాలు మెండుగా ఉంటాయి కావున మన రాష్ట్రంలో ఉన్న మంచినీటి వనరులలో మన తెలంగాణ మత్స్యకారులు శాస్త్రీయ పద్ధతిలో యాజమాన్య పద్ధతులను పాటించి తమ చేపల దిగుబడిని రెట్టింపు చేసుకోవాలని మరియు తెలంగాణ రాష్ట్రాన్ని చేపలకు ఒక ముఖ్య కేంద్రంగా తయారు చేసుకోవాలని కోరారు. అదే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారులకు అందిస్తున్న వివిధ రకాల పథకాలను గురించి క్లుప్తంగా వివరించారు. బి. రవీందర్ మత్స్య శాస్త్రవేత్త మాట్లాడు తూ మత్స్య రంగంలో తెలంగాణ రాష్ట్ర మరియు మన దేశ ప్రస్తుత స్థితిగతుల గురించి మరియు నీటి వనరుల గురించి అదేవిధంగా భవిష్యత్ కార్యాచరణ గురించి మరియు జలాశయాలలో ఉండే వివిధ రకాల నీటి కలుపు మొక్కల నిర్మూలన గురించి తెలంగాణ మత్స్యకారులకు క్లుప్తంగా వివరించారు.అదేవిధంగా మత్స్య పరిశోధన స్థానంలో గల చేప పిల్లల హేచరీ యూనిట్, బయోఫ్లాక్ ట్యాంక్స్, సమీకృత కోళ్లు మరియు చేపల పెంపకం, సమీకృత గొర్రెలు మరియు చేపల పెంపకం, సమీకృత చేపలు మరియు వరి పెంపకం మరియు వివిధ రకాల అలంకరణ చేపలు, వివిధ రకాల సాగు చేపల గురించి క్షేత్ర స్థాయిలో మత్స్య రైతులకు క్లుప్తంగా వివరించారు.డాక్టర్ జి. గణేష్ మాట్లాడుతూ పంజరాలలో చేపల పెంపకం చేసేటప్పుడు పాటించవలసిన నీటి యాజమాన్య పద్ధతులు, మేత యాజమాన్య పద్ధతు లు మరియు వ్యాధుల నిర్వహణ గురిం చి మత్స్యకారులకు సంక్షిప్తంగా వివరించారు. దివ్య మాట్లాడుతూ జలాశయాలలో పెంచదగిన చేప జాతుల గురించి తెలుపుతూ రోహు, బొచ్చే, బంగారు తీగ, ఫంగాస్ చేపలు, పులస లాంటి చేప జాతులను ఎంపిక చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా వివిధ మండలాల నుంచి సుమారు మత్స్యకారులు 16 మంది పాల్గొన్నారు.

## మోదీ నిరంకుశత్వానికి రాహుల్ గాంధీ అరెస్టే నిదర్శనం

- ♦ విద్యార్థుల, నిరుద్యోగుల భవిష్యత్తుతో కేంద్రప్రభుత్వం చెలగాటమాడుతుందని మండిపాటు
- ♦ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ప్రధాని మోదీ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్
- ♦ కూసుమంచి మండల కేంద్రంలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం



**పాలేరు ఆర్.సీ జూలై22 ప్రజా జ్యోతి** ఏఐసీసీ టీపిసిసి ఆదేశానుసారం తెలంగాణ రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పిలుపుమేరకు సర్పంచులు నాయకులు ఆధ్వర్యంలోనిరసన కార్యక్రమంలో భాగంగాపోటీ పరీక్షల లీకేజీలతో దేశంలోని లక్షలాది మంది విద్యార్థుల, నిరుద్యోగ యువత జీవితాలను నాశనం చేస్తూ, వారి తరపున ప్రశ్నిస్తున్న లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అక్రమంగా అదుపులోకి తీసుకోవడం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసినందుకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తక్షణమే తమ పదవులకు రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు.

**››› రాహుల్ గాంధీ అక్రమ అరెస్ట్‌ను ఖండిస్తూ....**

కూసుమంచి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేపర్ లీకేజీల వల్ల కష్టపడి చదివిన విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతుంటే కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. బాధితుల పక్షాన నిలబడి న్యాయం చేయాలని ఆందోళన చేసిన రాహుల్ గాంధీపై పోలీసులు బలప్రయోగానికి దిగడం సిగ్గుచేటన్నారు. తక్షణమే ప్రధాని నరేంద్ర మోదీ, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని పట్టుబట్టారు. అరెస్టులకు, అక్రమ కేసులకు కాంగ్రెస్ శ్రేణులు భయపడేది లేదని, విద్యార్థులు, నిరుద్యోగుల హక్కుల సాధన కోసం రాహుల్ గాంధీ నాయకత్వంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యామ్నాయ పంటల సాగువైపు రైతులు మళ్లాలి





(మొదటి పేజీ తరువాయి...)

జాగ్రత్తగా వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ సూచించిన విధంగా రైతులు ఆయిల్‌పామ్, చిరుధాన్యాలు,పప్పు ధాన్యాలు వంటి తక్కువ నీటిఅవసరమున్న పంటలను సాగు చేయాలని సూచించారు. ఏప్రిల్ 2026 నుంచే అధికారులు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పిస్తున్నప్పటికీ రైతులు వరి సాగుపై పట్టుబడితే తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు.1977లో వచ్చిన కరువు కంటే ప్రస్తుతం వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్న సూపర్ ఎల్‌నినో ప్రభావం మరింత తీవ్రమై ఉండే అవకాశముందని అన్నారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో దీని ప్రభావం పెరిగి భూగర్భ జలాలు మరింత తగ్గే అవకాశం ఉందని,త్రాగునీటి పరిరక్షణపై అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఖమ్మం జిల్లాకు కృష్ణా జలాలు మాత్రమే సరిపోవని,దశాబ్దాలుగా గోదావరి జలాలను తీసుకురావాలనే ప్రజల ఆకాంక్ష ఉందన్నారు. గత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న సమయంలో సీతారామ ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించి శ్రీరాముడి పేరుతో 'సీతారామ' ప్రాజెక్టుగా నామకరణం చేశామని తెలిపారు. ప్రస్తుతం ఆ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలు జిల్లాకు అందుతున్నాయని చెప్పారు.ఇంజినీర్ల సూచనల మేరకు వైరాకు తరలించిన గోదావరి నీటిని రాజీవ్ కాలువ షట్టర్లు మూసివేసి తిరిగి ఖమ్మం వైపు మళ్లించే ప్రయోగం జరుగుతోంద న్నారు. మ ంచుకొండ తో పాటు ఇతర ఎత్తిపోతల వ్యవస్థల ద్వారా చెరువులు నింపి, మంచుకొండ ఓవర్‌ఫ్లోను మున్నేరులోకి మళ్లించడం ద్వారా ఖమ్మం నగర త్రాగునీటి అవసరాలను తీర్చేప్రయత్నం చేస్తున్నామని వివరించారు.

అవసరమైతే డీప్‌కట్ నుంచి మంచుకొండకు ఎత్తిపోతల ద్వారా నీటిని తరలించే అత్యవసర ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.సుమారు రూ.90 కోట్లతో నిర్మించిన రాజీవ్ కాలువ వల్ల రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే పరిస్థితి ఏర్పడిందని, ఇది సాగునీటి రంగంలో విశేష విజయమని పేర్కొన్నారు.

ఈ ప్రాజెక్టుకు సాంకేతిక సూచనలు అందించి విజయవంతంగా పూర్తి చేసిన ఇంజినీర్లను ప్రత్యేకంగా అభినందించారు.పశ్చిమాసియా యుద్ధాల ప్రభావంతో బొగ్గు, గ్యాస్ కొరత ఏర్పడి విద్యుత్ సరఫరా,యూరియా ఉత్పత్తిపై ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయని మంత్రి తెలిపారు.రైతులకు పారదర్శకంగా యూరియా అందించేందుకు ప్రభుత్వం యూరియా బుకింగ్ యాప్‌ను ప్రవేశపెట్టిందని, ఇది పూర్తిగా రైతుల సంక్షేమం కోసమేనని చెప్పారు. రాజకీయ ప్రేరేపణలను నమ్మవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు.వీబీజీఆర్ఏఎం నిధులను వినియోగించి ఎన్ఎస్పీ కాలువల్లో పెరిగిన పొదలను తొలగించాలని జిల్లా కలెక్టర్‌కు మంత్రి సూచించారు.

ఖమ్మం నగరంలో ప్రణాళికాబద్ధంగా మొక్కలు నాటాలని, విద్యుత్ స్తంభాల సమీపంలో మొక్కలు నాటకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రాజెక్టుల్లో నీటి లభ్యత చాలా తక్కువగా ఉందని, రాబోయే నెలల్లో వర్షాలు కురవకపోతే త్రాగునీటి సమస్య కూడా తలెత్తే అవకాశముందని అన్నార.అందుబాటులో ఉన్న నీటిని అత్యంత పొదుపుగా వినియోగిస్తూ వచ్చే జూన్-2027 వరకు త్రాగునీటి అవసరాలు తీరేలా కార్యాచరణ సిద్ధం చేశామని తెలిపారు.ఇప్పటి వరకు గోదావరి జలాలను వైరాకు తరలించామని, ప్రస్తుతం రాజీవ్ కాలువ షట్టర్లను మూసివేసి గోదావరి నీటిని తిరిగి ఖమ్మం వైపు మళ్లించి పాలేరు రిజర్వాయర్ ను నింపే అవకాశాలను ఇంజినీర్లు, నిపుణులు పరిశీలిస్తున్నారని చెప్పారు. ఈ ప్రక్రియను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.ఈ ప్రయోగం ద్వారా త్రాగునీటి సమస్యను అధిగమించగలమనే విశ్వాసం ఉందన్నారు. అయితే వర్షాలు లేకుంటే వరి, మిర్చి వంటి అధిక నీటి అవసరమున్న పంటల సాగు కష్టసాధ్యమవుతుందని హెచ్చరించారు. నీరు కనిపిస్తున్నదని నిర్లక్ష్యం చేయకుండా అధికారులు సూచిస్తున్న ప్రత్యామ్నాయ పంటలనే సాగు చేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.అనంతరం మంత్రి ఖమ్మం నగరంలోని 3, 4, 5 డివిజన్లలో యూఐడీఎఫ్ నిధులతో రూ.175 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, సీసీ కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, సిఇ ఇరిగేషన్ శ్రీనివాస రెడ్డి,ఎం.వెంకటేశ్వర్లు, డిపిఓ రాంబాబు,వివి పాలెం గ్రామ సర్పంచ్ కాపా ఆదినారాయణ, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై కేజ్ వీల్స్ ట్రాక్టర్లు నడిపితే కఠిన చర్యలు: ఏన్కూర్ ఎస్సై



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** రోడ్లపై కేజ్ వీల్స్ అమర్చిన ట్రాక్టర్లను నడపడం చట్టరీత్యా నేరమని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏన్కూర్ ఎస్సె సంధ్య తెలిపారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు కేజ్ వీల్స్ అమర్చి రోడ్లపై తిరిగే ట్రాక్టర్లను సీజ్ చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఏన్కూర్ మండలం, టి.ఎల్.పేట గ్రామ ప్రధాన రహదారిపై ట్రాక్టర్‌కు ఫుల్ వీల్స్ అమర్చి నడపడం వల్ల రోడ్డు తీవ్రంగా దెబ్బతిన్నట్లు గుర్తించి,ఈ ఘటనకు సంబంధించి టి.ఎల్.పేట గ్రామానికి చెందిన కూచిపూడి నరసింహారావు పై ప్రభుత్వ ఆస్తికి నష్టం కలిగించినందుకు సంబంధిత చట్టాల ప్రకారం ఏన్కూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.ప్రజల కోసం ప్రభుత్వం ఎంతో ఖర్చు చేసి గ్రామాల వరకు మెరుగైన రహదారులను నిర్మిస్తోందని, కాబట్టి వాటిని సురక్షితంగా ఉంచడం, రోడ్డు దెబ్బతినకుండా చూసుకోవడం అందరి బాధ్యతని అన్నారు.వ్యవసాయ పనుల కోసం ట్రాక్టర్లకు కేజ్ వీల్స్ అమర్చడం సాధారణమే అయినప్పటికీ,పొలాల వద్ద పనులు ముగిసిన తర్వాత కేజ్ వీల్స్ తొలగించి సాధారణ టైర్లు వేసుకోవాలి. లేదా రోడ్లకు నష్టం జరగకుండా ప్రత్యామ్నాయాలు వాడాలన్నారు.ట్రాక్టర్ యజమానులు నిబంధనలు పాటించి,ట్రాక్టర్ డ్రైవర్లకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఎవరైనా నిబంధనలుఉల్లంఘిస్తున్నట్లు గుర్తించినా డయల్ –100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగు – ఉద్యాన సాగు మేలు

♦ **జిల్లా ఇన్చార్జి ఉద్యాన అధికారి అనిత శ్రీ**

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల సాగు చేయడమే మేలని జిల్లా ఇంచార్జ్ ఉద్యాన అధికారి అనిత శ్రీ అన్నారు. తక్కువ నీటి వినియోగం తక్కువ, సాగు ఖర్చు తక్కువ కలిగిన, నీటి ఎద్దడిని తట్టుకునే కూరగాయ పంటలు వేసుకోవడం వల్ల కొంతమేర ప్రయోజనం కలుగుతుంది. ఇటువంటి వర్షాభావ పరిస్థితులలో ఉద్యాన అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించడం, సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీనిద్వారా రైతులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవాల్సిందిగా,ప్రత్యామ్నాయ పంటలలో కూరగాయల సాగు చేపట్టాలని రైతులను కోరినారు.

**ఎల్ నినో అంటే ఏమిటి** ఎల్ నినో అనేది మధ్య, తూర్పు పసిఫిక్ మహాసముద్రంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా పెరగడం వల్ల ఏర్పడే వాతావరణ పరిస్థితి. దీని ప్రభావం ప్రపంచవ్యాప్తంగా వర్షపాతం మరియు ఉష్ణోగ్రతలపై కనిపిస్తుంది.తెలంగాణపై ఎల్నినో ప్రభావం సాధారణం కంటే తక్కువ వర్షపాతం వచ్చే అవకాశం.రుతుపవనాల ప్రారంభం ఆలస్యం కావచ్చు.వర్షాల మధ్య ఎక్కువ విరామాలు ఏర్పడవచ్చు.అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం.పంటల పెరుగుదల మరియు దిగుబడిపై ప్రతికూల ప్రభావం.

**వ్యవసాయంపై ప్రభావం** విత్తనాలు ఆలస్యంగా వేయాల్సిన పరిస్థితి.మొలక శాతం తగ్గే అవకాశం.పుష్పించే మరియు గింజలు ఏర్పడే దశల్లో తేమ కొరత.దిగుబడి తగ్గే అవకాశం.పశుగ్రాస కొరత ఏర్పడే అవకాశం.రైతులు తీసుకోవాల్సిన చర్యలు వర్షాలు స్థిరంగా వచ్చిన తర్వాత మాత్రమే విత్తనాలు వేయాలి.తక్కువ కాలంలో పండే, కరువును తట్టుకునే పంటలను ఎంచుకోవాలి.పత్తి,మొక్కజొన్నతో పాటు కంది,పెసర,మినుము,కొర్ర,సజ్జ,నువ్వులు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలి వర్షపు నీటిని చెరువులు, ఫార్మ్ పాండ్లలో నిల్వ చేయాలి.అంతర పంటల సాగు చేపట్టాలి.కలుపు నివారణ, మల్చింగ్ ద్వారా నేల తేమను సంరక్షించాలి.రుతుపవనాల ఆలస్య ప్రారంభం మరియు దీర్ఘకాలిక బెట్ట పరిస్థితుల్లో పాటించాల్సిన యాజమాన్య చర్యలు రుతుపవనాల ప్రారంభం తరువాత ఏడు రోజులలో తేలిక నేలల్లో 50-60మి.మీ., బరువు నేలల్లో 60-75 మి.మీ. వర్షపాతం సమకూరిన తర్వాత మాత్రమే విత్తనాలు వేయాలి.నల్ల రేగడి నేలల్లో తేమ సంరక్షణ కోసం 120 సెం.మీ. వెడల్పు గల ఎత్తు బోదెలు, 60 సెం.మీ. వెడల్పు,30 సెం. మీ. లోతు గల కాలువలు ఏర్పాటు చేయాలి.మధ్యస్థ లేదా తేలికపాటి నేలల్లో బోదేలు మరియు కాలువలు పద్దతులను అనుసరించాలి.నేలలో తగిన తేమ ఏర్పడే వరకు ఎరువుల వినియోగాన్ని వాయిదా వేయాలి.కలుపు నియంత్రణ మరియు నేల తేమ సంరక్షణ కోసం తరచూ అంతర దుక్కులు చేయాలి.వర్షాలు వచ్చిన తరువాత సిఫారసు చేసిన మోతాదులో నత్రజని మరియు పొటాష్ ఎరువులను వేయాలి.పంట కీలక ఎదుగుదల దశలలో ప్రాణాధార నీటిపారుదల ఇవ్వాలి.పరిమిత నీటి వనరులు ఉన్నప్పుడు సాలు విడిచి సాలుకు నీటిపారుదల చేయాలి. దీర్ఘకాలిక బెట్ట పరిస్థితుల్లో 2% యూరియా లేదా 1% పొటాషియం నైట్రేట్ ($KNO_2$) ద్రావణాన్ని 2-3 సార్లు పిచికారీ చేయాలి.విత్తిన 25–30 రోజుల తరువాత వర్షపు నీటి సంరక్షణ కోసం ప్రతి 3.6 మీటర్లకు వాలుకు అడ్డంగా ఒక లోతైన సాలు లేదా తేమ సంరక్షణ కాలువ తీయాలి.రసం పీల్చే కీటకాల ఉధృతిని పర్యవేక్షించి తగిన పురుగుమందులతో సకాలంలో నియంత్రించాలి.నీటి కుంటల్లో నిల్వ చేసిన నీటితో ప్రాణాధార నీటిపారుదల కల్పించాలి.విశ్వవిద్యాలయం ప్రతి మంగళవారం, శుక్రవారం విడుదల చేసే వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలను పాటించాలి.అంతర పంటల విధానాన్ని అనుసరించాలి.వాతావరణానికి అనుకూలమైన పంట రకాల ఎంపిక (కరువు, వరద, వేడి తట్టుకునే రకాలు )వాతావరణ సూచనల ఆధారంగా సకాలంలో విత్తడం అంతర పంటలు,మిశ్రమ పంటల సాగు సంరక్షణ వ్యవసాయం (కనిష్ట దుక్కి / జీరో టిల్లేజ్ )పంట అవశేషాలను నేలపై కప్పుగా ఉంచడం నేల పరీక్షల ఆధారంగా సమతుల్య ఎరువుల వినియోగం సమగ్ర పోషక నిర్వహణ సేంద్రియ ఎరువులు మరియు జీవ ఎరువుల వినియోగం ఫార్మ్ పాండ్లు మరియు నీటి నిల్వ నిర్మాణాలు,డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ నీటిపారుదల పద్దతులు,మల్చింగ్ ద్వారా నేల తేమ సంరక్షణ రిడ్జ్ అండ్ ఫరో,బ్రాడ్ బెడ్ అండ్ ఫరో సాగు వర్షాభావ పరిస్థితులలో కూరగాయ పంటలలో టమాటా,వంగ,బెండ,చిక్కుళ్ళుపాలకూరతోటకూర,మునగ,బీర,సొర,కాకర, దోస, పచ్చి మిర్చి వంటి రకాలు ఈ పరిస్థితిని తట్టుకుంటాయి.



**ఉద్యాన శాఖ రాయితీలు :**

ప్లాస్టిక్ మల్చింగ్ ద్వారా నీటి పొదుపును చేసుకోవచ్చని దానికి ఉద్యాన శాఖ ద్వారా ఎకరాకు రూ.8000 సబ్సిడీ లభిస్తుందని తెలిపారు.కూరగాయ పందిర్లు వేసుకునే రైతులకు 50 శాతం రాయితీపై ఎకరానికి రూ.10000 రూపాయల రాయితీ అందిస్తుంది.ఆయిల్ ఫామ్, డ్రిప్ సౌకర్యం ఉద్యాన శాఖ కల్పిస్తుందని తెలిపారు.కూరగాయ పంటలలో టమాండా వంగ బెండ చిక్కుళ్ళు పాలకూర తోటకూర మునగ బీరస్వర కాకర దోస మిరప వంటి రకాలు ఈ పరిస్థితిని చుట్టుకుంటాయి.అధిక దిగుబడి నిచ్చు పండ్ల తోటల రకాల విస్తీర్ణం పెంపకంలో భాగంగా మామిడి జామ అరటి బొప్పాయి సీతాఫలం డ్రాగన్ ఫ్రూట్ లాంటి తోటలకు 40 శాతం రాయితీ కల్పిస్తుంది అని తెలిపారు.టమాటా సాగు చేయాలనుకునే రైతులు సాహు ఆరాధ్యక్షక్ పూస రూబీ రకాలను వంగలో మంజరి అరబిల్ కాంత్ కోసం పురుగులాంగ్ రకాలను బెండ సాగులో అరానామిక్య భూసావని చిక్కుల్లో ఆకుకూరలు అంటే పంటల వర్షపాతం పరిస్థితులను తట్టుకునే రకాలను ఎంచుకోవాలని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించిన బొగ్గుల గోవర్ధన్ రెడ్డి



ఎర్రుపాలెం ప్రజా జ్యోతి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఉదయం అల్పాహార కార్యక్రమాన్ని వెంకటాపురం లో సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి బుధవారం ప్రారంభించడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు మహోన్నతమైన కార్యక్రమాన్నికి శ్రీకారం చుట్టిన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉపముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి ఎర్రుపాలెం మండలం క్రిమిష్టు అండ్ డ్రగ్గిస్ట్, మండల అధ్యక్షులు కర్నాటి సుధాకర్ రెడ్డి వెంకటాపురం గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రు వెంకటేశ్వరావు ఎర్రుపాలెం మండలం తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, వేముల వెంకటేశ్వరరావు మేకల రమేష్, పాఠశాల ఉపాధ్యాయి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎల్ నినో పై అప్రమత్తం గ్రామ సభలతో రైతులకు అవగాహన



కల్లూరు, జూలై 22: ప్రజా జ్యోతి ఎల్ నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై మండల స్థాయి అధికారులకు మండల పరిషత్ కార్యాలయంలో కార్యచరణ సమావేశ నిర్వహించారు. వ్యవసాయం పశుపోషణ రంగాలపై ఎల్ నినో ప్రభావాన్ని తగ్గించేలా రైతులు ప్రజలకు అవగాహన కల్పించేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో గ్రామసభలు నిర్వహించాలని సమావేశంలో నిర్వహించారు. గ్రామస్థాయిలో రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగు నీటి పొదుపు పశువుల సంరక్షణ మేత నిల్వ తాగునీటి నిర్వహణ వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఆయా శాఖలు సమన్వయంతో పనిచేస్తూ అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో చంద్రశేఖర్, తహసీల్దార్ బ్రహ్మేశ్వర రావు, జెడి (పశుసంవర్ధక శాఖ) డి ఈ ఈ (ఐబి) ఎంపీఓ, ఎంఏఓ దేవత శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పి ఎం శ్రీ జడ్పిహెచ్ఎస్ మడుపల్లి విద్యార్థులకు హౌస్ గ్రూప్ టీ షర్ట్స్ బహుకరణ



మధిర ప్రజా జ్యోతి మండల పరిధిలోని పిఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ మడుపల్లి విద్యార్థులను నాలుగు హౌస్ లు గా ఏర్పాటు చేశారు. ఈ నాలుగు హౌస్ లను శకుంతలా దేవి గ్రూప్, సి.వి. రామన్ గ్రూప్, అబ్దుల్ కలాం గ్రూప్, రవీంద్రనాథ్ ఠాగూర్ గ్రూపులుగా విభజించారు. ఈ నాలుగు గ్రూపులకు ఒక్కొక్క రంగు టీ షర్ట్స్ ను బహూకరించామని హెచ్ఎం తోట నరసింహారావు గారు తెలిపారు. ప్రతి గురువారం విద్యార్థులందరూ ఈ టీషర్ట్స్ ను ధరించి రావాలని విద్యార్థులకు సూచించారు. మొత్తం 35 వేల రూపాయలు వెచ్చించి టీషర్ట్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు బుసా కోటేశ్వరరావు కంచపోగు, ఆడమ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమస్యలను పరిష్కరించాలి

- సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు చింతల చెరువు కోటేశ్వరరావు
- బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 24 గంటల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలి
- సిపిఎం మండల కార్యదర్శి కిలారి సురేష్
- మంచాలు, పరుపులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు
- కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ ఇస్లావత్ సక్కుబాయి
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పరుపు, దిండ్లు కొరత ఉన్నది
- బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని డాక్టర్ వేముల స్రవంతి
- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేజీబీవీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,

సమీకృత బాలికల సంక్షేమ గృహం సందర్శించిన నాయకులు



బోనకల్, జూలై 22 (ప్రజా జ్యోతి): సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం, మహిళా సంఘం, సిఐటియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం బోనకల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం , కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, సమీకృత సంక్షేమ బాలికల వసతి గృహాన్ని బుధవారం సందర్శించి అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు మాట్లాడుతూ... ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వీపర్ పోస్టు ఖాళీగా ఉండుటవలన హాస్పటల్ పరిశుభ్రపరుచుటకు ఇబ్బంది అవుతుందని, తాత్కాలికంగా మంద దనమ్మను, రోగుల బట్టలు శుభ్రపరుచుటకు మల్లెల సుశీల అనే దోబిని ఏర్పాటు చేశారు. కానీ వారికి గత మూడు సంవత్సరముల నుండి జీతం ఇవ్వడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ వేముల స్రవంతి మాట్లాడుతూ... మొదటి ఏఎన్ఎం పోస్ట్ ఒకటి, రెండవ ఏఎన్ఎం పోస్టు ఒకటి ఖాళీగా ఉన్నాయని, రోగులకు కావాల్సిన పరుపులు, దిండ్లు కొరత బాగా ఉన్నదని తెలియజేశారు. చింతలచెరువు కోటేశ్వరరావు, పార్టీ మండల కార్యదర్శి కిలారి సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం మధిర డివిజన్ అధ్యక్షులు బంధం శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బంధం రాజ్యం, మహిళా సంఘం మధిర డివిజన్ అధ్యక్షురాలు జొన్నల గడ్డ సునీత, సిఐటియు బోనకల్ మండల కన్వీనర్ గుగులోతు నరేష్ మాట్లాడుతూ... ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్నటువంటి సమస్యలను వెంటనే పరిష్కరించి రోగులకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, అధికారులపై ఉన్నదని, రాత్రి వేళల్లో ప్రజలకు ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు అత్యవసర చికిత్స కోసం ఖమ్మం వెళ్లవలసి వస్తుందని కాబట్టి బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 24 గంటల హాస్పటల్గా అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం మండల కేంద్రం లోని ఆయుర్వేద హాస్పటల్, సమీకృత సంక్షేమ బాలికల వసతి గృహం, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అక్కడ ఉన్నటువంటి సౌకర్యాలు, ఇబ్బందులు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ ఇస్లావత్ సక్కుబాయి మాట్లాడుతూ... కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో మంచాలు, పరుపులు లేకపోవటం వలన విద్యార్థినిలు క్రిందనే పడుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వం స్పందించి వారికి వెంటనే మంచాలు, పరుపులు ఏర్పాటు చేయాలని నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోవిందపురం (ఎల్ ) సర్పంచ్ మంద కరుణ,వ్యవసాయ కార్మిక సంఘం బోనకల్ మండల అధ్యక్షులు తెల్లాకుల శ్రీనివాసరావు, పెద్దప్రోలు రామారావు, ఉప్పర శ్రీను, బిల్లా విశ్వనాథం, నారపోగు జాన్ సైమన్, గద్దె రామారావు, చేపూరి వెంకటేశ్వర్లు, కొమ్మినేని పురుషోత్తం, పెద్దప్రోలు కోటేశ్వరరావు, ఏసుపోగు బాబు, ఎం తిరుపతమ్మ, ఎం వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు ప్రభుత్వ ఆస్పత్రిలో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి

- మౌలిక వసతులు కల్పించాలని ప్రజా సంఘాల డిమాండ్



కల్లూరు, జూలై 22 ప్రజా జ్యోతి కల్లూరు ప్రభుత్వ ఆస్పత్రి (తెలంగాణ వైద్య విధాన పరిషత్ )లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, ఖాళీగా ఉన్న వైద్యులు, సిబ్బంది పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ఐద్వా, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, సీఐటీయూ, సీపీఎం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆస్పత్రిలో సమగ్ర సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో వైద్య సేవలు, సిబ్బంది, మౌలిక వసతులు, రోగులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. సర్వేలో జనరల్ సర్జన్, ఆర్థోపెడిక్ వైద్యుడు, గైనకాలజిస్టులు, పీడియాట్రిషన్లు, ఫిజీషియన్లు, పాథాలజిస్టు, డెంటల్ వైద్యుడు, ఎంబీబీఎస్ వైద్యులు, కంటి వైద్యుడు, గ్యాస్ట్రోఎంటరాలజిస్టు పోస్టులు ఖాళీగా లేదా తాత్కాలిక నియామకాలతో కొనసాగుతున్నట్లు గుర్తించారు. హెడ్ నర్సులు, స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్టులు, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ల పోస్టులను కూడా పూర్తిస్థాయిలో భర్తీ చేయాలని కోరారు. ఆస్పత్రిలో ఈసీజీ, ఎక్స్‌రే యంత్రాలను ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం ఉన్న 40 పడకలను 80కు పెంచాలని, ఆర్థోపెడిక్ పరికరాలు, ట్రామా కేర్, అంబులెన్స్, 50 ఐవీ స్టాండ్లు, ఆపరేషన్ థియేటర్‌కు రెండు సెట్ల శస్త్రచికిత్స పరికరాలు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. అలాగే పోస్టుమార్టం కోసం ఆటాప్సీ టేబుల్, పురుష, మహిళా నర్సింగ్ ఆర్డర్లీలు, నాలుగు ఫ్రీజర్ బాక్సులు ఏర్పాటు చేయాలని కోరారు. ఆస్పత్రిలో ఐసీయూ, బ్లడ్ బ్యాంక్ ను ఏర్పాటు చేయడంతో పాటు అదనంగా శానిటేషన్ వర్కర్లు, పేషెంట్ కేర్ సిబ్బందిని నియమించాలని, ప్రత్యేక వంటశాల, పార్కింగ్ షెడ్ నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలంటే ప్రభుత్వ ఆసుపత్రులను అన్ని విధాలుగా బలోపేతం చేయాలి ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేసి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాదల వెంకటేశ్వరరావు వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షులు తన్నీరు కృష్ణార్జున్ రావు, ఐద్వా డివిజన్ కార్యదర్శి తన్నీరు కృష్ణవేణి, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు దోమతోటి పుల్లయ్య, సిఐటియు నాయకులు గంపల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే విద్యలో ఉత్తమ ఫలితాలు

- బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ
- బోనకల్ ప్రభుత్వ పాఠశాలలో అల్పాహార విందును ప్రారంభించిన సర్పంచ్ బానోతు జ్యోతి కొండ



బోనకల్, జూలై 22 (ప్రజా జ్యోతి): విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించగలరని బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న అల్పాహార పథకాన్ని బుధవారం బోనకల్ ప్రభుత్వ పాఠశాలలో గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ ప్రారంభించారు. విద్యార్థులకు సర్పంచ్ జ్యోతి కొండ స్వయంగా అల్పాహారం వడ్డించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోతు జ్యోతి కొండ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం అందించడం ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఉదయం అల్పాహారం తీసుకోవడం వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత పెరిగి, తరగతి గదిలో చురుకుగా పాఠాలు నేర్చుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా, సంక్షేమ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ, అల్పాహార పథకం ద్వారా విద్యార్థుల హాజరు పెరగడంతో పాటు ఆరోగ్య పరిస్థితులు మెరుగుపడతాయని, చదువుపై ఆసక్తి కూడా పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు పోటు వెంకటేశ్వర్లు, ఉప్పర శ్రీను, గ్రామ పెద్దలు గుగులోతు నాగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీచంద్, పాఠశాల సిబ్బంది, విద్యా కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులు ఆనందంగా అల్పాహారం స్వీకరించారు.

# అమెరికాతో వ్యవసాయ వాణిజ్య ఒప్పందాలు రద్దు చేయాలి

- రైతు, వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



**ముదిగొండ జులై 22(ప్రజా జ్యోతి )** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒత్తిడితో ప్రధాని నరేంద్ర మోదీ కుదుర్చుకున్నట్లు ఆరోపిస్తున్న వ్యవసాయ ఉత్పత్తుల వాణిజ్య ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

ఈ మేరకు ముదిగొండలో రెండు సంఘాల ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడు తూ, వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులకు అనుమతించే ఒప్పందాల వల్ల భారత రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలను ఎదుర్కొనే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యంగా పౌల్ట్రీ రంగంతో పాటు ఇతర వ్యవసాయ అనుబంధ రంగాలు కూడా తీవ్ర సంక్షోభంలో పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ఈ ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, రైతు సంఘం మండల అధ్యక్షుడు మాదినేని రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పొన్నం వెంకటేశ్వరావు, పాపినేని నరసింహారావు, రైతు సంఘం మండల కార్యదర్శి కొలేటి ఉపేందర్‌రావు, సీపీఎం మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, నాయకులు పయ్యావుల పుల్లయ్య, పుచ్చకాయల లక్ష్మయ్య, నేమిలి సైదులు, ముదిగొండ సర్పంచ్ కట్టకూరు ఉపేందర్, యువజన సంఘం కార్యదర్శి మెట్ల సతీష్, నాయకులు ఇరుకు నాగేశ్వరరావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మా గ్రామంలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలి

- విద్యుత్ శాఖ ఏడీఈ వై.వి. ఆనంద్ కుమార్‌కు వినతి పత్రం అందజేసిన సర్పంచ్ మందా కరుణ



**బోనకల్, జూలై 22 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని గోవిందపురం (ఎల్) గ్రామంలో విద్యుత్ సౌకర్యాల మెరుగుదల కోసం కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచ్ మందా కరుణ ఆధ్వర్యంలో బుధవారం విద్యుత్ శాఖ ఏడీ వై.వి. ఆనంద్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మందా కరుణ మాట్లాడుతూ... గ్రామంలో పలు ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు విరిగిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే కొత్త స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని కోరారు. అదే విధంగా గ్రామంలో అవసరమైన ప్రాంతాల్లో కూడా కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రంపై స్పందించిన అధికారులు, కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు అవసరమైన ఎస్టిమేట్ సిద్ధం చేసి సంబంధిత ఉన్నతాధికారులకు పంపించి, వీలైనంత త్వరగా పనులు చేపడతామని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య, మాజీ ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీత, వార్డ్ నెంబర్ ముత్తారపు రవి, కళ్యాణపు కిరణ్ కుమార్ పసుపులేటి నరేష్, మంద జాను తదితరులు ఉన్నారు.

## రాహుల్ గాంధీ అరెస్టును తీవ్రంగా ఖండించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి



**ఎర్రుపాలెం ప్రజాజ్యోతి** లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ ని ఢిల్లీలో జరిగిన నిరసన కార్యక్రమం సందర్భంగా పోలీసులు అదుపులోకి తీసుకోవడాన్ని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని పేర్కొన్నారు. అలాంటి హక్కును కాలరాస్తూ ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, ప్రజల తరపున ప్రశ్నించే గొంతులను అణచివేసే ప్రయత్నమేనని విమర్శించారు. దేశంలోని యువత, విద్యార్థులు, రైతులు, నిరుద్యోగులు మరియు సామాన్య ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న రాహుల్ గాంధీ పై ఇటువంటి చర్యలు చేపట్టడం ద్వారా ప్రజల గొంతును ఎవరూ మూయలేరని వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపు ధోరణిని విడనాడి, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలని, ప్రతిపక్ష నాయకులపై వేధింపులు, అక్రమ అరెస్టులు వంటి చర్యలను వెంటనే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో విభిన్న అభిప్రాయాలను గౌరవించడం ప్రభుత్వ బాధ్యత అని, ప్రజల స్వేచ్ఛా హక్కులను హరించే చర్యలు దేశ ప్రజాస్వామ్యానికి హానికరమని వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు.

# విద్యార్థులు మంచిగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

- మోటమర్రి గ్రామ సర్పంచ్ మర్రి సురేష్
- మోటమర్రి ప్రభుత్వ పాఠశాలలో అల్పహార కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్



**బోనకల్, జులై 22 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు మంచిగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని మోటమర్రి గ్రామ సర్పంచ్ మర్రి సురేష్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మోటమర్రి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గ్రామ సర్పంచ్ మర్రి సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయు లోవెల్ కుమార్ లచే ఆల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మర్రి సురేష్ మాట్లాడుతూ... పేద విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలకు సక్రమంగా హాజరై బాగా చదువుకోవాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా ఈ కార్యక్రమాన్ని రాష్ట్రస్థాయిలో శ్రీకారం చుట్టారనీ అన్నారు. విద్యార్థులు మంచిగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని, ప్రభుత్వం అందించే నాణ్యమైన విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి భూక్య రాకేష్ , పాఠశాల ఉపాధ్యాయులు కొమ్ము శ్రీనివాసరావు, గుత్తా. శ్రీనివాసరావు, వీరన్న, బంగారయ్య, ఫిరోజ్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## న్యూ లక్ష్మీపురం గ్రామ పంచాయతీ లో తుది దశకు చేరుకున్న సర్ ప్రక్రియ



**ముదిగొండ జులై 22(ప్రజా జ్యోతి )** ప్రత్యేక సమగ్ర సవరణ సర్ కార్యక్రమం (మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మాజీ సర్పంచ్ బి ఎల్ ఓ మహమ్మద్ అజ్గర్ న్యూ లక్ష్మీపురం గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పల్లెపొంగు రమేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటింటికి వెళ్లి ఫారం లు పూరించే ప్రక్రియ తుది దశకు చెరుకున్నది.డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార ఆదేశానుసారం మధిర నియోజకవర్గ బి ఎల్ ఓ ఇన్చార్ మల్లెల అజయ్ మండల అధ్యక్షులు గుడిపూడి బుచ్చి రామయ్య మండల బి ఎల్ ఓ ధర్మాగారు సూచనల మేరకు ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారములు పూర్తి చేయడం జరుగుతున్నది. ఓటర్ వద్దకే నేరుగా వెళ్లి ఓటర్ కు ఏటువంటి అసౌకర్యం, ఇబ్బంది కలగకుండా వారి ఇంటి వద్దకే వెళ్లి ఫారం లు పూరించే బాధ్యతను బి ఎల్ ఓ పంచాయతీ సెక్రెటరీ డేగల సురేష్ మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సార్ ప్రక్రియను పూర్తి చేసే పనిలో నిమగ్నమవ్వగా నిర్దేశిత లక్ష్యం. 03-08-2026.కు ముందే నేడు తుది దశకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో మారుతి వీరయ్య, మహమ్మద్ ఫరీద్ పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజీలపై ఆందోళన నిర్వహిస్తున్న జన్-జీ ల పై పోలీస్ దాష్టికాన్ని ఖండించిన బీఆర్ఎస్

- బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బంక మల్లయ్య



**ముదిగొండ జులై 22(ప్రజా జ్యోతి )** నీట్ పేపర్ లీకేజీల బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామ చేయాలని డిమాండ్ చేస్తూ గత మూడు రోజులుగాఢిల్లీ జంతర్ మంతర్ మరియు పార్లమెంటు వద్ద ఆందోళన నిర్వహిస్తున్న జన్–జీ లపై పోలీసుల లాటిఛార్జి మరియు భాష్ప గోళాల ప్రయోగాన్ని బీఆర్ఎస్ ముదిగొండ మండల కమిటీ తీవ్రంగా ఖండించింది చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయలు ఇవ్వాలని నీట్ పేపర్ లీకేజీల బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా నాయకులు బంకా మల్లయ్య డిమాండ్ చేశారు గత రెండు రోజులుగా పార్లమెంటు ఉభయ సభలలో ఈ అంశంపై ప్రతిపక్ష పార్లమెంట్ సభ్యులు స్తంభింప చేశారని దీన్ని త్వరగా తేల్చాలన్నారు.

## పేకాట స్థావరాలపై ముదిగొండ పోలీస్ శాఖ ఉక్కు పాదం



**ముదిగొండ జులై 22(ప్రజా జ్యోతి )** ముదిగొండ మండలం లో గల గోకినేపల్లి గ్రామ శివారు లో గల పామాయిల్ తోటలో కొందరు వ్యక్తులు జూదం ఆడుతున్నారు అనే సమాచారం మేరకు, ముదిగొండ ఇన్స్పెక్టర్ ఆదేశాల మేరకు ఆ ప్రదేశం పైన దాడి చేసి ముగ్గురిని అదుపులోకి తీసుకోడం జరిగింది. కొంత మంది పారిపోవడం జరిగింది. నిందితులు 1. గుంజలూరి రాజు 2. షేక్ మహ్మద్ 3. షేక్ పాషా. నిందితుల దగ్గరి నుంచి ఒక సెల్ఫోన్, 2 ద్విచక్ర వాహనాలు, 1200/–ల రూపాయల నగదు స్వాధీనం చేసుకోడం జరిగింది. ఇన్స్పెక్టర్ ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.